Bhavani Publication Trust https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు

The people's Verdict

తెలుగు జాతీయ దినపత్రిక

రిపోర్టర్లు కావలెను
అధునాతన సాంకేతికతతో..
ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందేందుకు
మీ ముందుకు వచ్చిన
ప్రజా టెలివిజన్
యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు
రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు.
నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..
సంప్రదించండి: 8309979541, 9494659622
ప్రజా TV PRAJA TELEVISION The People's Favour
మా యూట్యూబ్ చానల్‌ను సపోర్ట్ చేయండి 8309979541
ప్రజా టెలివిజన్
తాజా వార్తలు, అప్‌డేట్, లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్

సంపుటి : 26 | సంచిక : 132 | హైదరాబాద్ | శనివారం 04 ఏప్రిల్ 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR

# బీఆర్ఎస్ సెక్రటరీ జనరల్ జీవన్‌రెడ్డి!

## సీనియర్ నేతకు కేసీఆర్ ఆఫర్త్వరలో గులాబీ గూటికి జీవన్‌రెడ్డి

కోడలు చర్మిష్మారెడ్డి రాజకీయ ప్రవేశం.. బహిరంగ సభలో చేరికకు ఏర్పాట్లు

మరో పక్క బీజేపీ ప్రయత్నాలు



**తాటిపర్తి జీవన్‌రెడ్డి. తెలంగాణ రాజకీయాల్లోనే కాకుండా, ఉమ్మడి రాష్ట్ర రాజకీయాల్లో ఆయనది ప్రత్యేక పాత్ర. కాంగ్రెస్ పార్టీలో సీనియర్ లీడర్‌గా.. ఒకనాడు కేసీఆర్‌పై పోటీకి దిగిన నాయకుడిగా మంచి పేరు ఉంది. అలాంటి నాయకుడికి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బంపర్ ఆఫర్ ఇచ్చినట్లు తెలుస్తోంది.**

(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)

ఆయనను పార్టీలో చేర్చుకుని.. పార్టీ సెక్రటరీ జనరల్ పోస్టు ఇవ్వనున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. త్వరలో జగిత్యాలలో భారీ బహిరంగ సభలో జీవన్‌రెడ్డి బీఆర్ఎస్‌లో చేరేందుకు రంగం సిద్ధం అయినట్లు సమాచారం. దాదాపు 42 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ ప్రస్థానం తర్వాత, కాంగ్రెస్ సీనియర్ నేత జీవన్ రెడ్డి ఆ పార్టీకి గుడ్ బై చెప్పారు. కేవలం పార్టీని వీడటమే కాకుండా, తన తదుపరి రాజకీయ ప్రయాణాన్ని భారత్ రాష్ట్ర సమితితో కొనసాగించాలని ఆయన నిర్ణయించుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. ముఖ్యంగా జగిత్యాల రాజకీయాల్లో తన ప్రత్యర్థిగాఉన్న సంజయ్‌కుమార్‌ను కాంగ్రెస్‌లోకి చేర్చుకోవడం, తన అనుచరుడి హత్య జరిగినప్పుడు ప్రభుత్వం స్పందించిన తీరుపై తీవ్ర మనస్తాపానికి గురైన జీవన్ రెడ్డి.. గౌరవంలేనిచోట ఉండలేను అని తెగేసి చెప్పారు.

### బీఆర్ఎస్ బంపర్ ఆఫర్

జీవన్ రెడ్డి వంటి ఉద్దండుడైన నేతను పార్టీలోకి ఆహ్వానించేందుకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ భారీ ఆఫర్లు

- మిగతా 2వ పేజీలో



## కేరళలో సీఎం రేవంత్‌వి.. మాయ మాటలే

ఇచ్చిన హామీలనే ఎగ్గొట్టారు

పొలిటికల్ టూరిస్టుల కల్లబొల్లి కబుర్లు.. వారి వలలో పడొద్దు

కేరళం ప్రజలను కోరిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

హైదరాబాద్, ఏప్రిల్ 03 (ప్రజాతీర్పు):

రాష్ట్రంలో ఆరు గ్యారెంటీలను అమలు చేయకున్నా, చేశామని సీఎం రేవంత్‌రెడ్డి కేరళం ఎన్నికల ప్రచారంలో అబద్ధాలు చెప్తున్నారని.. కేరళంలో ఆయన మాటలను ఎవరూ వినరని, ఆయన ఉపన్యాసాలతో ఓట్లు పడవని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఎద్దేవా చేశారు. కేరళం ప్రజలు చాలా తెలివైనవారు, రానున్న ఎన్నికల్లో వారు అత్యంత జాగ్రత్తగా ఆలోచించి ఓటేస్తారన్న

- మిగతా 2వ పేజీలో



టెక్స్‌టైల్స్ అనేది మనకు కేవలం పరిశ్రమ కాదు, అది మన జీవనధారం. నిజాం కాలం నుంచి ప్రపంచవ్యాప్తంగా ఉన్న వ్యాపారులు వస్త్రాలు, ముత్యాల కోసం హైదరాబాద్‌కు వచ్చేవారు. పోచంపల్లి ఇక్కత్, గద్వాల్ చీరలు, వరంగల్ దుర్రీస్, నారాయణపేట చేనేత వంటివి మన సంస్కృతిలో భాగం

- సీఎం రేవంత్‌రెడ్డి

## టెక్స్‌టైల్స్ మన జీవనాధారం

# తెలంగాణ డీఎన్‌ఏ

- ఐటీ, ఫార్మాతో పాటు వస్త్రరంగంలో అగ్రగామిగాఎదగడమే లక్ష్యం
- 2047 నాటికి తెలంగాణను దక్షిణాసియా టెక్స్‌టైల్స్ రాజధానిగా తీర్చిదిద్దుతాం : సీఎం రేవంత్‌రెడ్డి
- టెక్స్‌టైల్స్ నేతన్నకు అందించే సామాజిక న్యాయం : శ్రీధర్‌బాబు

ఏప్రిల్ 03 (ప్రజాతీర్పు)

తెలంగాణ రాష్ట్రం కేవలం ఐటీ, ఫార్మా రంగాల్లోనే కాకుండా ప్రపంచ వస్త్రరంగంలోనూ అగ్రగామిగా ఎదగడమే లక్ష్యంగా ముందుకు సాగుతోం దని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. తెలంగాణకు వస్త్రరంగంతో విడదీయరాని అనుబంధం ఉందన్నారు. టెక్స్‌టైల్స్ రం గం తెలంగాణ డీఎన్‌ఏలోనే ఉంది అని సీఎం చెప్పారు. హైటెక్స్‌లో శుక్రవారం 13వ ఏషియన్ టెక్స్‌టైల్స్-2026 కాన్ఫరెన్స్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి సీఎం హాజరయ్యారు. ఏషియన్ టెక్స్‌టైల్స్ కాన్ఫరెన్స్-2026లో ఇమేజినింగ్ ది ఫ్యూచర్ ఆఫ్ గ్లోబల్ టెక్స్‌టైల్స్ పైన నివేదికను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ, 'టెక్స్‌టైల్స్ అనేది మనకు కేవలం పరిశ్రమ కాదు, అది మన జీవనధారం. నిజాం కాలం నుంచి ప్రపంచవ్యాప్తంగా ఉన్న వ్యాపారులు వస్త్రాలు, ముత్యాల కోసం హైదరాబాద్‌కు వచ్చేవారు. పోచంపల్లి ఇక్కత్,

- మిగతా 2వ పేజీలో



## గిరిజనుల అభివృద్ధికి రోడ్ మ్యాప్

అస్సాంలో బీజేపీ గెలుపుతో అమలు ఖాయం

ఎన్నికల సభల్లో హోం మంత్రి అమిత్ షా

గువాహటి: అస్సాంలోని గిరిజనుల అభివృద్ధికి ప్రధాని మోదీ, సీఎం హిమంత బిశ్వ శర్మ ఒక సమగ్ర రోడ్ మ్యాప్‌ను సిద్ధం చేసి ఉంచారని, ముచ్చటగా మూడోసారి బీజేపీ గెలుపుతో అమలు చేయడం తథ్యమని హోం మంత్రి అమిత్ షా ప్రకటించారు. గోల్‌పారా, కామ్‌రూప్ జిల్లాల్లో శుక్రవారం జరిగిన బీజేపీ ఎన్నికల ప్రచార ర్యాలీల్లో మంత్రి ప్రసంగించారు. ఆదివాసీ మహిళను దేశ రాష్ట్రపతిగా అన్నేళ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ చేయలేకపోయిందని విమర్శించారు. ద్రౌపదీ ముర్మును దేశ ప్రథమ పౌరురాలిగా చేసిన ఘనత ప్రధాని మోదీకే దక్కుతుందన్నారు. పలాశ్‌బరిలో ఐఐఎం ఏర్పాటుకు ఉద్దేశించిన బిల్లును

- మిగతా 2వ పేజీలో



## కాంగ్రెస్‌తోనే మా పోరాటం

పాఠశాల ఫీజుల దోపిడీని నియంత్రించాలి

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత

-2లో



## భీకరంగా యుద్ధం

35వ రోజూ పశ్చిమాసియాలో తీవ్ర ఉద్రిక్తలు

47 డ్రోన్లు, 18 బాలిస్టిక్, నాలుగు క్రూయిజ్ క్షిపణులను కూల్చేసిన యూఏఈ

1,000 మంది హిజ్బుల్లా యోధులు హతం: ఐడీఎఫ్

టెహ్రాన్/ బీరుట్/ జెరూసలేం/అబుదాబీ, ఏప్రిల్3: ఇరాన్, -అమెరికా- యెల్ మధ్య యుద్ధ ఘర్షణ తీవ్రమవుతోంది. పశ్చిమాసియాలో 35వ రోజైన శుక్రవారం ఇటు ఇరాన్, అటు గల్ఫ్ ప్రాంతాల్లో భీకర దాడులు కొనసాగాయి. బీరుట్‌లోని హిజ్బుల్లా మౌలిక సదుపాయాలపై ఇజ్రాయెల్ దాడులు చేసింది. ఈ నగరమంతా మూడు పెద్ద పేలుడు శబ్దాలు ప్రతిధ్వనించాయని రాయిటర్స్ పేర్కొంది. ఇరాన్‌లో గల్ఫ్ ఓడరేవు అయిన చారక్ పై అమెరికా -ఇజ్రాయెల్ దాడిలో ఒకరు మృతి చెందారు. ఒక ప్యాసింజర్ టెర్మినల్,

# త్వరలో కొత్త పింఛన్లు

## రెండు లక్షల మందికి రేవంత్ గుడ్‌న్యూస్

**సంక్షేమ పథకాలతో తెలంగాణ రాజకీయాల్లోనే కాకుండా, ప్రజల్లో పాజిటివిటీ సంపాదించుకుంటున్న సీఎం రేవంత్‌రెడ్డి కొత్త పెన్షన్లపై కీలక నిర్ణయం తీసుకున్నారు. చేయూత పథకం కింద కొత్తగా రెండు లక్షల మందికి పింఛన్లు మంజూరు చేసేందుకు రూట్‌మ్యాప్ సిద్ధం చేస్తున్నారు.**



(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)

రాష్ట్రంలోని అర్హులైన వారికి పెన్షన్లు పంపిణీపై ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది. కొన్నేళ్లు పెన్షన్ల కోసం వేచిచూస్తున్న వారికి గుడ్‌న్యూస్ చెప్పింది. 2026-27 ఆర్థిక సంవత్సరంలో కొత్తగా రెండు లక్షల మందికి చేయూత పథకం ద్వారా నెలనెలా పింఛన్లను అందించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు మార్గదర్శకాలను రూపొందిస్తోంది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటినుంచి అర్హులైన వారికి పెన్షన్లు అందించేందుకు చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా కొత్తగా లక్ష మందికి పెన్షన్లను మంజూరు చేస్తున్నట్లు, వచ్చే ఆర్థిక సంవత్సరంలో (2026-27) రెండు లక్షల మందికి పెన్షన్లు కొత్తగా జారీ చేస్తామని బడ్జెట్ ప్రసంగంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించిన విషయం తెలిసిందే. ఇప్పటికే బడ్జెట్లో వీటికి నిధులను కూడా

- మిగతా 2వ పేజీలో



## ఆరు గ్యారంటీలేవీ?

పిల్లలు పుడితేగానీ కల్యాణలక్ష్మి రావడం లేదు

రేవంత్.. నీ నియోజకవర్గంలో వంద శాతం రుణమాఫీ అమలైందా?

కొడంగల్‌లో చర్చించుకుందాం రా.. అంటూ హరీశ్ సవాల్

-2లో


# బీఆర్ఎస్ సెక్రటరీ జనరల్ జీవన్‌రెడ్డి!

(మొదటి పేజీ తరువాయి)

ప్రకటించినట్లు తెలుస్తోంది. గతంలో కె. కేశవరావు నిర్వహించిన సెక్రటరీ జనరల్ పదవిని జీవన్ రెడ్డికి అప్పగించాలని గులాబీ బాధ్యులు భావిస్తున్నారు. పార్టీలో ఆయన సీనియారిటీకి తగిన గుర్తింపు ఇవ్వడం ద్వారా, కాంగ్రెస్ బాధితులందరికీ బీఆర్ఎస్ అండగా ఉంటుందనే సంకేతాన్ని పంపాలని కేసీఆర్ వ్యూహంగా కనిపిస్తోంది. అంతేకాకుండా, ఆయన చిన్న కోడలు చర్మిషారెడ్డికి వచ్చే ఎన్నికల్లో అసెంబ్లీ టిక్కెట్ ఇచ్చేందుకు కూడా పార్టీ సుముఖత వ్యక్తం చేసినట్లు సమాచారం.

**బీజేపీ ప్రయత్నాలు..**

జీవన్ రెడ్డిని తమ పార్టీలోకి లాగేందుకు భారతీయ జనతా పార్టీ కూడా గట్టిగానే ప్రయత్నించింది. అయితే, జాతీయ పార్టీల తీరుపై విరక్తి చెందిన ఆయన, ప్రాంతీయ పార్టీలోనే తనకు, తన అనుచరులకు సరైన రక్షణ ఉంటుందని భావిస్తున్నారు. ముఖ్యంగా ఈటల రాజేందర్ వంటి బలమైన నేతలు బీజేపీలో చేరిన తర్వాత అక్కడ ఎదుర్కొంటున్న పరిస్థితులు, వారి ప్రాధాన్యత తగ్గడాన్ని జీవన్ రెడ్డి నిశితంగా గమనించినట్లు తెలుస్తోంది. జాతీయ పార్టీల్లో చేరి దిక్కులేకుండా పోవడం కంటే, ప్రాంతీయ పార్టీలో ఉండి సొంత గడ్డపై పోరాడటమే మిన్న అనే అభిప్రాయానికి ఆయన వచ్చినట్లు సన్నిహితులు చెబుతున్నారు.



# ఆరు గ్యారంటీలేవీ?

## పిల్లలు పుడితేగానీ కల్యాణలక్ష్మి రావడం లేదు

### రేవంత్.. నీ నియోజకవర్గంలో వంద శాతం రుణమాఫీ అమలైందా?

### కొడంగల్‌లో చర్చించుకుందాం రా.. అంటూ హరీశ్

నారాయణపేట: 'ఆరు గ్యారంటీల అమలు ఎక్కడ జరుగుతున్నాయి. పిల్లలు పుడితే గానీ కల్యాణలక్ష్మి రావడం లేదు. 'పాలమూరు బిడ్డలను మోసం చేసి గద్దెనెక్కావు. నీ సొంత నియోజకవర్గంలో ఏ గ్రామంలోనైనా వందశాతం రుణమాఫీ చేపట్టావా.. కొడంగల్‌కు రా చర్చించుకుందాం'అంటూ సీఎం రేవంత్‌రెడ్డికి మాజీ మంత్రి హరీశ్‌రావు సవాల్ విసిరారు. నారాయణపేట జిల్లా కొత్తపల్లి మండల పరిధిలోని తిమ్మారెడ్డిపల్లిలో గురులోకా మసంద్ బావాజీని శుక్రవారం ఆయన దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండలంలోని ఎక్కామెడ్ శివారులో మీడియాతో మాట్లాడారు. రెండు లక్షల ఉద్యోగాలు ఇచ్చామని తప్పుడు ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రిని అసెంబ్లీలో నిలదీస్తే ఇచ్చింది 16 వేల ఉద్యోగాలేనని చెప్పారన్నారు. ఇప్పటికే రైతుబంధు మూడుసార్లు ఎగ్గొట్టావని, వడ్లకు బోనస్ రెండుసార్లు ఇవ్వలేదని.. కూట్లో రాయి తీయనోడు.. ఏట్లే రాళ్లు తీశాడంటా అన్నట్టుంది నీ పరిస్థితి అంటూ రేవంత్‌రెడ్డిపై సెటైర్లు వేశారు. 'మహారాష్ట్రలో జరిగిన ఎన్నికల ప్రచారానికి సీఎం రేవంత్‌రెడ్డి వెళ్లారు.. అక్కడ కాంగ్రెస్ ఓడిపోయింది. మళ్లీ కేరళలో జరుగుతున్న ఎన్నికల ప్రచారానికి వెళుతున్నారు. రేవంత్.. నీది ఐరన్ లెగ్ అక్కడ సైతం కాంగ్రెస్ పార్టీ ఓడిపోవడం ఖాయం'అంటూ హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. పాలమూరు--రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో 1.83 కోట్ల క్యూబిక్ మీటర్ల పనులు చేపడితే, మిగిలిన 30 లక్షల క్యూబిక్ మీటర్ల పనులు చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వానికి మూడేళ్లు కావొస్తున్నా పూర్తి చేయడం లేదన్నారు. మూడవ ఫేజ్‌లో ఉన్న పాలమూరు ఎత్తిపోతల పథకంలోని కాల్వలను తవి?వతే కొడంగల్‌కు 1.50 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. 90 శాతం పనులు పూర్తి చేసిన పాలమూరును పక్కనపెట్టి కమీషన్లకోసం రూ.4,500 కోట్లతో నారాయణపేట--కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని చేపడుతున్నారని విమర్శించారు. ఫ్యూచర్ సిటీ అందాల పోటీలు, ఫుట్‌బాల్ షో అంటూ వేల కోట్లు ఖర్చు చేశావు గానీ.. లంబాడ సోదరులకు చేసింది ఏమీ లేదన్నారు. ఈ సమావేశంలో మాజీ మంత్రులు శ్రీనివాస్‌గౌడ్, లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు పట్నం నరేందర్‌రెడ్డి, చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, పాల్గొన్నారు.

# త్వరలో కొత్త పింఛన్లు

(మొదటి పేజీ తరువాయి)

కేటాయించారు. ఈ క్రమంలో జూన్ 2వ తేదీ నుంచి కొత్తగా రెండు లక్షల మందికి పెన్షన్లు పంపిణీ ప్రారంభించే అవకాశం ఉందని తెలుస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ కేటగిరీల్లో 42.23 లక్షల మంది నెలనెలా పెన్షన్లు పొందుతున్నారు. వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, గీత, చేనేత కార్మికులు, హెచ్ఐవీ, బోధకాలు బాధితులకు నెలకు రూ.2,016 చొప్పున ప్రభుత్వం పెన్షన్ అందిస్తోంది. దివ్యాంగులకు మాత్రం రూ.4,016గా ఇస్తున్నారు. గత మూడేళ్లుగా బోధకాలు, డయాలసిస్ బాధితులకు తప్ప కొత్తగా ఎలాంటి పెన్షన్లు మంజూరుకాకపోవడంతో అర్హులైన వారు తీవ్ర నిరాశలో ఉన్నారు. ఈ క్రమంలో జూన్ నెలలో కొత్త పెన్షన్లు అందిస్తామని ప్రభుత్వం పేర్కొనడంతో భారీ మొత్తంలో పెన్షన్ల కోసం దరఖాస్తులు వస్తున్నాయి. అయితే, ఇందులో కేవలం రెండు లక్షల మంది అత్యంత అర్హులను ఎంపిక చేసేందుకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు త్వరలోనే పటిష్ఠమైన వడపోత కార్యక్రమం చేపట్టేందుకు సిద్ధమవుతున్నారు. కొత్త పెన్షన్లకోసం దాదాపు 12లక్షల మంది వేచి చూస్తున్నారు. వీరిలో రెండు లక్షల మందిని మాత్రమే ఎంపిక చేయనున్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు అర్హులైన వారిని ఎంపిక చేసే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు.

# గిరిజనుల అభివృద్ధికి రోడ్ మ్యాప్

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ అడ్డుకునేందుకు ప్రయత్నించిందని ఆరోపించారు. 'మీరు ఎంతగా అడ్డుకున్నా, ఐఐఎం ఏర్పాటును ఏమాత్రం ఆపలేరు'అంటూ లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. మినీ అస్సాంగా పేరున్న గోల్‌పారా జిల్లాలోని పలు గిరిజన తెగల అభివృద్ధికి పాటుపడేది బీజేపీ మాత్రమేనని అమిత్ షా నొక్కి చెప్పారు. అదే సమయంలో, గిరిజనులు మెజారిటీగా ఉన్న జిల్లాలు ఉమ్మడి పౌరస్మృతి(యూసీసీ) అమలు పరిధిలోకి రావని వివరించారు. ప్రతి గిరిజన కుటుంబానికీ ఒక ఆవు, ఒక గేదెను పంపిణీ చేస్తామని సహకార శాఖ మంత్రిగా ఇది తన హామీ అంటూ ఆయన ప్రకటించారు. హెలికాప్టర్‌లో సాంకేతిక లోపం కారణంగా ధుబ్రి జిల్లా గోలక్‌గంజ్‌లో ఆయన పాల్గొనాల్సిన ఎన్నికల ర్యాలీ రద్దయింది.జజజ

## టెక్స్‌టైల్స్ మన జీవనాధారం

# తెలంగాణ డీఎన్ఏ

(మొదటి పేజీ తరువాయి)

గద్వాల్ చీరలు, వరంగల్ దుర్రీస్, నారాయణపేట చేనేత వంటివి మన సంస్కృతిలో భాగం' అని చెప్పారు. ఈ సదస్సులో పాల్గొంటు న్న వారు అతిథులు మాత్రమే కాదని, తెలంగాణ అభివృద్ధి భాగస్వాములు, మా విజన్‌ను పంచుకునే స్నేహితులన్నారు. శతాబ్దా లుగా కళలు, సంస్కృతి, సంప్రదాయాలు టెక్స్‌టైల్స్‌ను పరిపూర్ణంగా తీర్చిదిద్దాయన్నారు. తెలంగాణ టెక్స్‌టైల్స్ రంగంలో ముం దంజలో ఉండటానికి చారిత్రక కారణాలు ఉన్నాయని, భారతదేశం లో పత్తి ఉత్పత్తితో పాటు నాణ్యతలోనూ ప్రపంచవ్యాప్తంగా మంచి పేరుందన్నారు. వరంగల్‌లో ప్రపంచస్థాయి మెగా టెక్స్‌టైల్ పార్కును ఏర్పాటుచేసినట్లు సీఎం తెలిపారు. తెలంగాణలో నైపుణ్యంతో పాటు సంకల్పం ఉందని, డీప్ టెక్, ఫార్మా, లైఫ్ సైన్సెస్, ఏరోస్పేస్, డిఫెన్స్ మాన్యుఫాక్చరింగ్, ఎనర్జీ ఇలా అనేక రంగాల్లో తెలంగాణ ముందంజలో ఉందని తెలిపారు.

**మాకు ఒక విజన్ ఉంది..**

తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌తో ముందుకెళ్లుతోందని సీఎం తెలిపారు. '2034 నాటికి ఒక ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారడం మా విజన్. టెక్స్‌టైల్స్ రంగంలోనూ ఒక విజన్ ఉంది. 2047 నాటికి తెలంగాణను దక్షిణ ఆసియాలో టెక్స్‌టైల్స్ రాజధానిగా తీర్చిదిద్దుతా ము. మా ప్రభుత్వం మీకు మౌలిక సదుపాయాలు, భూమి, విద్యుత్, నీరు, ప్రోత్సాహకాలలతో పాటు వేగంగా అనుమతులు మంజూరు చేస్తుంది.. ప్రపంచానికి సరితూగే విధానాలు మా వద్ద ఉన్నాయి. అత్యుత్తమ మానవ వనరులు మా బలం. మీకు విజన్ ఉంటే, మేము మీకు సరైన భాగస్వాములు. కలిసి, ప్రపంచాన్ని మార్చగల పూర్తి టెక్స్‌టైల్ ఎకోసిస్టమ్‌ను నిర్మిద్దాం.

**సినిమా నిర్మాణానికి కేంద్రంగా..**

హైదరాబాద్ భారతదేశానికి మాత్రమే కాదు, ప్రపంచానికి కూడా సినిమా నిర్మాణ కేంద్రంగా ఎదుగుతోందని చెప్పారు. 'ఇటీవల నెట్‌ఫ్లిక్స్ ఐలైన్ స్టూడియోలను ఇక్కడ ప్రారంభించింది. టాలీవుడ్, బాలీవుడ్ ఇప్పటికే హైదరాబాద్‌ను తమ కేంద్రంగా ఉపయోగిస్తున్నాయి ఇప్పుడు హాలీవుడ్ కూడా చేరింది. సినిమా రంగం తమ ఫ్యాషన్‌ను కూడా తెలంగాణ నుంచే పొందేలా ప్రోత్సహిస్తాం. పర్యావరణ పరిరక్షణ మా అత్యున్న త ప్రాధాన్యం. గ్రీన్ టెక్స్‌టైల్ హబ్‌లను అభివృద్ధి చేస్తాం. యువతకు, ముఖ్యంగా మహి ళలకు, శిక్షణ అందిస్తాం. సంప్రదాయ ఆలోచనలను ఆధునిక టూల్స్‌లో కలిపి డిజైన్, కట్టింగ్, స్టిచింగ్‌లో ఉపయోగించేలా చేస్తాం. ప్రపంచానికి వ్యాక్సిన్లు, ఔషధాలు అందించిన రాష్ట్రం మనది. ఆపిల్ ఇయర్‌పాడ్స్ కూడా ఇక్కడే తయారవుతున్నాయి. ఇప్పుడు ప్రపంచంలోని ప్రతి దేశంలో తెలంగాణలో తయారైన దుస్తులు ధరించేలా చేయాలని మా లక్ష్యం. పెట్టుబడిదారులకు నా పిలుపు ఇదే.. మేం కేవలం ఒక రాష్ట్రం కాదు, విజయవంతమైన భాగస్వాములం. కలిసి ఒక కొత్త భవిష్యత్తును నిర్మిద్దాం. తెలంగాణ రైజింగ్ ప్రయాణంలో భాగస్వాములు కావాలి' అని సీఎం సూచించారు.

**గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి : మంత్రి తుమ్మల**

తెలంగాణలో టెక్స్‌టైల్స్ రంగం కేవలం ఒక పరిశ్రమ మాత్రమే కాదని, అది వేలాది కుటుంబాల జీవనాధారం, మన సంస్కృతి, సంప్రదాయాల ప్రతిబింబమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. చేనేత రంగం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో జీవనోపాధి పొందుతున్న కుటుంబాల సంఖ్య అధికంగా ఉందని ఆయన తెలిపారు. ప్రభు త్వం టెక్స్‌టైల్స్ రంగాన్ని కేవలం ఆర్థిక ప్రగతిగా కాకుండా, ఒక సామాజిక బాధ్యతగా భావిస్తోందని ఆయన స్పష్టం చేశారు. సంప్రదాయ చేనేత కళలను పరిరక్షిస్తూ, వాటికి ఆధునిక సాంకేతికతను జోడించి, అంతర్జాతీయ మార్కెట్లలో పోటీపడే స్థాయికి తీసుకు వెళ్లడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు ఈ సంస్థ ద్వారా యువతకు ఆధునిక శిక్షణ, డిజైన్ పరిజ్ఞానం, సాంకేతిక నైపుణ్యాలు అందించబడుతున్నాయని తెలిపా రు. ఇది దేశీయ, అంతర్జాతీయ మార్కెట్ల అవసరాలకు అనుగుణంగా నూతన ఉత్పత్తులను అభివృద్ధి చేయడంలో కీలక పాత్ర పోషిస్తుందని ఆయన పేర్కొన్నారు టెక్స్‌టైల్స్ రంగం ద్వారా ముఖ్యంగా మహిళలు, యువత, గ్రామీణ కుటుంబాలకు విస్తృత ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని మంత్రి స్పష్టం చేశారు.

**వ్యాపారం మాత్రమే కాదు..: మంత్రి శ్రీధర్‌బాబు**

స్వేచ్ఛ కేవలం బ్యాలెట్ బాక్స్ ద్వారా మాత్రమే కాదు, మగ్గం ద్వారా కూడా వస్తుందని స్వదేశీ ఉద్యమంతో వందేళ్ల క్రితమే మహాత్మగాంధీ నిరూపించారని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. గతాన్ని విస్మరించొద్దని, భవిష్యత్తుకు ఇంజిన్‌లా మార్చుకున్నప్పుడే అద్భుతాలు ఆవిష్కృతమవుతాయని, ఆ దిశగానే తెలంగాణ లో ప్రజాప్రభుత్వం అడుగులు వేస్తోందని మంత్రి పేర్కొన్నారు. 'మా దృష్టిలో టెక్స్‌టైల్స్ అంటే కేవలం వ్యాపారం మాత్రమే కాదు.. అది అట్టడుగున ఉన్న నేతన్నకు అందించే సామాజిక న్యాయం. గ్లోబల్ సప్లయ్ చైన్‌లో నేతన్న కేవలం కూలీగానే మిగిలిపోకుండా యజమానిగా ఎదగాలన్నదే మా ప్రభుత్వ సంక ల్పం. ఆ దిశగా నేతన్నలను ప్రోత్సహిస్తున్నాం. అన్నిరకాలుగా అండగా ఉంటు న్నాం. చరఖాకు టెక్నాలజీని అనుసంధానించి మేడిన్ తెలంగాణ బ్రాండ్‌ను మరింత విశ్వవ్యాప్తం చేయాలనే సంకల్పంతో న్యూస్వదేశీ విజన్‌ను ఈ వేదికపై నుంచే శ్రీకారం చుట్టబోతున్నాం. ఏ దేశం లేదా పరిశ్రమ ఒంటరిగా ఎదగలేదు. ఇది ఎవరూ కాదనలేని అక్షర సత్యం. అందుకే గ్లోబల్ ఫ్యాషన్ కారిడార్లు, సర్క్యులర్ హబ్స్‌తో తెలంగాణ ను ప్రపంచానికి కనెక్ట్ చేసే ప్రయత్నం చేస్తున్నాం. డిజిటల్ డిజైన్, గ్లోబల్ కనెక్టివిటీ ద్వారా మన నేతన్నల నైపుణ్యాన్ని మిలాన్, న్యూయార్క్ వంటి అంతర్జాతీయ ఫ్యాషన్ వేదికలపైకి చేర్చాలని లక్ష్యంతో ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకొని ముందుకెళ్తున్నాం. రాబోయే రోజుల్లో టెక్స్‌టైల్ రంగంలో తెలంగాణను కేవలం ఒక ఫ్యాక్టరీలా మాత్రమే కాకుండా, కొత్త ఆవిష్కరణలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచే మేధో కేంద్రంగా తీర్చిదిద్దేలా చిత్తశుద్ధితో కృషిచేస్తున్నాం. అందు కోసం తక్కువ ధర కంటే, అత్యున్నత నా ణ్యతకే ప్రాధాన్యత ఇస్తున్నాం. బ్లాక్చైన్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, ఏఐ లాంటి టెక్నాలజీస్ సాయంతో సప్లైచైన్‌లో పారదర్శకతకు పెద్దపీట వేస్తున్నాం. కేవలం ఉత్పత్తిపైనే కాకుండా ఆవిష్కరణలను ప్రోత్సహించే ఎకోసిస్టం ను అభివృద్ధి చేస్తున్నాం.. అదే మా విజన్ 2047' అని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు.

**ఆకలిని, అసంతృప్తిని మిగిల్చే అభివృద్ధి వ్యర్థం**

'ఆకలిని, అసంతృప్తిని మిగిల్చే అభివృద్ధి వ్యర్థమని గాంధీజీ చెప్పారు. అందుకే రైతు, నేతన్న, కార్మికుడు, పెట్టుబడిదారుడు, ఇలా అందరూ కలిసి లాభాలను పంచుకునే కొత్త పారిశ్రామిక వ్యవస్థకు శ్రీకారం చుట్టేందుకు తెలంగాణ సిద్ధంగా ఉంది' అని మంత్రి తెలి పారు. 'ఈ లక్ష్యం పెద్దదే. కానీ.. తెలంగాణ భవిష్యత్తు కోసం ఎదురుచూడటం లేదు. దాన్ని నిర్మించే పనిలో నిమగ్నమై ఉన్నామన్నారు. భవిష్యత్తును నిర్మించేందుకు తెలంగాణతో కలిసి పనిచేసేందుకు ముందుకు రావాలని రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఇక్కడికి విచ్చేసిన పారిశ్రామికవేత్తలు, నిపుణులను సాదరంగా ఆహ్వాని స్తున్నాం' అని శ్రీధర్‌బాబు చెప్పారు.

# భీకరంగా యుద్ధం

(మొదటి పేజీ తరువాయి)

పౌర మౌలిక సదుపాయాలు దెబ్బతిన్నాయి. మరోవైపు 18 బాలి స్టిక్ క్షిపణులు, 47 డ్రోన్లు, 4 క్రూయిజ్ క్షిపణులను అడ్డుకున్నామని యూఏఈ వెల్లడించింది. ఈ మేరకు యూఏఈ రక్షణ మంత్రిత్వశాఖ ఎక్స్‌లో పేర్కొంది. ఇంకోవైపు టెహ్రాన్‌లోని విశ్వవిద్యాలయ ప్రాంగణం, విమా నాశ్రయంపై దాడి జరిగినట్లు ఇరాన్ ప్రభు త్వ మీడియా వెల్లడించింది. కువైట్‌లో అల్-షువైఖ్ పోర్టులో ఆగిన అమెరికా ఉభయ చర నౌకలపై దాడి చేసినట్లు టెహ్రాన్ తెలిపింది. రెండు వారాల్లో మూడోసారి కువైట్ లోని చమురు శుద్ధి కర్మాగారంపై దాడి జరిగిందని అల్‌జజీరా పేర్కొంది. ఇరాన్ దాడి లో డీశాలినేషన్ ప్లాంట్ దెబ్బతిన్నదని కువైట్ తెలిపింది. మరోపక్క అమెరికా బ్లాక్ హాక్‌ను కూల్చివేశామని ఇరాన్ మీడియా పేర్కొంది. యూఎస్ఎస్ అబ్రహం లింకన్‌ను లక్ష్యంగా చేసుకున్నట్లు ఐఆర్జీసీ పేర్కొం ది. గల్ఫ్ ప్రాంతమంతటా అమెరికాకు చెందిన ఆస్తులను లక్ష్యంగా చేసుకుని, తమ 'ఆపరేషన్ ట్రూ ప్రామిస్ 4' 91వ దశలో భాగంగా కొత్త విడత దాడులు నిర్వహించినట్లు ఐఆర్జీసీ ప్రకటించింది. యూఏఈలోని ఒక స్థావరం వెలుపల అమెరికన్ ఫైటర్ పైలట్లు, ఫ్లైట్ ఇంజనీర్ల బృందంపై బాలిస్టిక్ క్షిపణులు దాడి చేశాయని తెలిపింది. ఇరాక్‌లోని ఇస్లామిక్ రెసిస్టెన్స్‌లో భాగమైన సరా యా అల్లియా అల్-దామ్, గత 24 గంటల్లో అమెరికా స్థావరాలను లక్ష్యంగా ఐదు దాడులు చేశామని తెలిపింది. టెల్ అవీవ్, ఎయిలాట్లలో ఇజ్రాయెల్ లక్ష్యాలపై మళ్లీ దాడులు జరిపినట్లు ఐఆర్జీసీ ప్రకటించింది. ఖేష్మ్ ద్వీపం సమీపంలో శత్రు యుద్ధ విమానాన్ని కూల్చివేసినట్లు ఇరాన్ వెల్లడించింది. ప్రభుత్వ మీడియా నివేదికల ప్రకారం.. ఖేష్మ్ ద్వీపానికి దక్షిణాన ఒక 'శత్రుయుద్ధ విమా నాన్ని లక్ష్యంగా చేసుకున్నామని పేర్కొంది. దాడికి గురైన ఆ జెట్ విమానం హెంగమ్, ఖేష్మ్ ద్వీపాల మధ్య ఉన్న గల్ఫ్‌జలాల్లో కూలిపోయిందని ఆరోపించింది. యెమెన్ నుంచి తమ భూభాగం వైపు ప్రయోగించిన ఒక క్షిపణిని గుర్తించినట్లు ఇజ్రాయెల్ సైన్యం తెలిపింది. యుద్ధం ప్రారంభమైనప్పటి నుం చి ఇది నాలుగో ఘటన. ఇజ్రాయెల్ హోమ్ ఫ్రంట్ కమాండ్ ముందస్తు హెచ్చరికలు జారీచేయడంతో పలు ప్రాంతాల్లో సైరన్లు మోగాయి. మరోపక్క తీవ్రఉద్రిక్తల నేపథ్యం లో ఇరాన్, లెబనాన్‌లో ఇప్పటి వరకు సుమారు 1,000 మంది హిజ్బుల్లా కార్యక ర్తలను హతమార్చినట్లు ఇజ్రాయెల్ సైన్యం తెలిపింది. ఈ మృతులలో హిజ్బుల్లా చీఫ్ రద్వాన్ దళానికి చెందిన వందలాది మంది ఉన్నారు. గత 24 గంటల్లో, హిజ్బుల్లా ఇజ్రా యెల్‌పైకి 130 రాకెట్లను ప్రయోగించింది. అయితే, కొన్ని నగరాలపై పడడంతో తీవ్రనష్టాన్ని కలిగించాయి.

# కాంగ్రెస్‌తోనే మా పోరాటం

## పాఠశాల ఫీజుల దోపిడీని నియంత్రించాలి

### తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత

హైదరాబాద్: వచ్చే ఎన్నికల్లో తమ ప్రధాన ప్రత్యర్థి కాంగ్రెస్ పార్టీనే అని, తమ పార్టీ పోరాటం కాంగ్రెస్‌తోనే అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టంచేశారు. ఎక్కడి నుంచి పోటీ చేయాలనే నిర్ణయం ఇంకా తీసుకోలేదని, సిద్దిపేట నుంచి కావొచ్చని.. మహిళలకు రిజర్వేషన్ అయితే గజ్వేల్ నుంచి కూడా పోటీ చేయొచ్చని తెలిపారు. సిద్దిపేట విషయంలో సీఎం రేవంత్‌రెడ్డికి, హరీశ్‌రావుకు మధ్య అంతర్గత ఒప్పందం ఉందని ఆరోపించారు. బంజారాహిల్స్‌లోని జాగృతి కార్యాలయంలో శుక్రవారం ఆమె విలేకరుల సమావేశంలో, అనంతరం చిట్‌చాట్‌లో మాట్లాడారు. "రేవంత్‌రెడ్డి గతంలో మహారాష్ట్ర, బిహార్‌కు వెళ్లి ప్రచారం చేస్తే.. అక్కడ కాంగ్రెస్ ఓడిపోయింది. ఇప్పుడు కేరళలోనూ అలాంటి ఫలితమే వస్తుంది. కేరళ ప్రజలకు ముఖ్యమంత్రి ఆరు గ్యారంటీల అమలు గురించి చెప్పడం విడ్డూరంగా ఉంది. మహిళా రిజర్వేషన్లు మా పార్టీకి గొప్ప అవకాశం. ఆడబిడ్డకు ఓటు వేయాలనే భావోద్వేగం ఉంటుంది. ఆర్థిక క్రమశిక్షణ పాటించే రాష్ట్రాలకు నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణలో ప్రాధాన్యం ఇవ్వాలి. ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యాలు ఒకేసారి 30 నుంచి 40 శాతం వరకూ ఫీజులు పెంచి విద్యార్థుల తల్లిదండ్రులను దోపిడీ చేస్తున్నాయి. ప్రభుత్వం వెంటనే ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలి" అని కవిత డిమాండ్ చేశారు.

# కేరళలో సీఎం రేవంత్‌వి.. మాయ మాటలే

(మొదటి పేజీ తరువాయి)

నమ్మకం తమకుందన్నారు. అయితే కొందరు పొలిటికల్ టూరిస్టులు కేరళంలో కల్లబొల్లి మాటలతో ప్రజల్ని మాయచేయాలని చూస్తున్నారని, వారి వలలో పడొద్దని ఆయన కోరారు. ఈ మేరకు కిషన్‌రెడ్డి కేరళం ప్రజలకు బహిరంగ లేఖ రాసారు. ఈ సందర్భంగా శుక్ర వారం నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. కేర ళంలో ఎన్నికల ప్రచారంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ, తెలం గాణలో ఆరు గ్యారెంటీలు అమలు చేశామని, కావాలంటే కేరళం ప్రజలు వచ్చి చూడాలని చెప్పడం పూర్తిగా అసత్య ప్రచారమన్నారు. ఆరు గ్యారెంటీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యాయని, ఒక్క పథకం కూడా సమర్థవంతంగా అమలుకాలేదని, అమలుచేయని పథకాలను అమలుచేసినట్టు చెప్పడం కాంగ్రెస్ పార్టీకి అలవాటుగా మారిందన్నారు. ఇది సాధారణ అబద్ధం కాదని, ప్రజలను మోసం చేసే ప్రయత్నమన్నారు. మహిళలకు నెలకు రూ. 2,500 ఇస్తామని చెప్పారు, ఇచ్చారా? పెన్షన్లు రూ. 2,000 నుంచి రూ. 4,000 చేస్తామని, దివ్యాంగులకు రూ. 3,000 నుంచి రూ. 6,000 చేస్తామని చెప్పారు, అమలు చేశా రా? అంటూ నిలదీశారు. దళిత కుటుంబాలకు రూ.12 లక్షలు ఇస్తామని చెప్పారు, ఇచ్చారా? బీసీలకు లక్ష కోట్లు కేటాయిస్తామని చెప్పారు..రెండు సంవత్సరాల్లో ఒక్క ఏడాది కూడా రూ. 20,000 కోట్లు ఇవ్వలేకపోయారని, ఇవన్నీ కేరళం ప్రజలకు చెప్పగలరా? అంటూ ఆయన ప్రశ్నించారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రజ లకు ఇచ్చిన గ్యారెంటీలను అమలు చేయకపోవడం మోసం అయితే, అమలు చేశామని చెప్పడం మరింత పెద్ద మోసమని, తప్పుడు ప్రచారం, అబద్ధాలు చెప్పడం ప్రజలకు దగా చేయడమే అన్నారు.

**కాంగ్రెస్ మాటలను నమ్మొద్దు..**

తెలంగాణలో పెళ్లయిన ఆడబిడ్డలకు తులం బంగారం ఎక్కడ?, ఉచిత ఎలక్ట్రిక్ స్కూటర్లు ఎక్కడ?, నిరుద్యోగ యువతకు 2 లక్షల ఉద్యోగాలు ఎక్కడ?, నిరుద్యోగ భృతి ఎక్కడ?.. ఈ హామీలన్నీ ఎక్కడికి పోయాయి? అని విమర్శించారు. కాంగ్రెస్ మాటలను నమ్మొద్దని, ఇప్పటికే లెఫ్ట్ పార్టీలు కేరళం ప్రజలనరు మోసం చేశాయని, గత 10 సంవత్సరాలుగా అభివృద్ధిని అడ్డుకున్నాయని, ఇప్పుడు కాంగ్రెస్ వస్తే అవినీతి మరింత పెరుగుతుందని ఆరోపించారు రేవంత్ రెడ్డి మాటలకు కేరళంలో విలువ లేదని, ఆయన ఎందుకు అక్కడికి వెళ్లారో అందరికీ తెలుసని, తెలంగాణ నుంచి డబ్బులు పంపుతున్నారనే అనుమానాలు ప్రజలకు వస్తున్నాయని అన్నారు. డబ్బులు కోసం, ఉపన్యాసాలు ఇవ్వమని వారు పిలుస్తున్నారు కానీ ఓట్లు మాత్రం పడవని పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డివి మోసం చేసే రాజకీయాలని, గతంలో కేసీఆర్ ఎలా హామీలు ఇచ్చి అమలు చేయలేదో, ఇప్పుడు రేవంత్‌రెడ్డి కూడా అదే మార్గంలో నడుస్తున్నారన్నారు.



**కాంగ్రెస్ నిర్ణయంతోనే జరిగాయి..**

2014కు ముందు బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలో.. కాంగ్రెస్ ప్రభుత్వం భద్రాచలం ముంపు ప్రాంతాలను అన్యాయంగా ఆంధ్రప్రదేశ్‌కు ఇచ్చిందని పేర్కొన్న విషయాలు హరీశ్‌రావు మరిచిపోయారా? అని ప్రశ్నించారు. విభజన చట్టంలో ఉన్న అంశాలు కాంగ్రెస్, యూపీఏ ప్రభుత్వ నిర్ణయాల వల్లే జరిగాయని, దీనికి బీజేపీ లేదా కేంద్ర ప్రభుత్వానికి సంబంధం లేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు స్కామ్ విషయంలో తాము పూర్తిస్థాయి దర్యాప్తు కోరుతున్నామని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం ఒక మేడిగడ్డ లేదా కొన్ని పిల్లర్ల విషయంపై మాత్రమే మాట్లాడుతున్నారని, ప్రాజెక్టు మొత్తంగా సీబీఐ విచారణకు ఇవ్వాలన్నారు. ప్రస్తుతం ఈ అంశం హైకోర్టులో ఉంది, పూర్తి నిజాలు బయటకు రావాలన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అనేక ఆరోపణలు చేసిందని, గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన అవినీతి, అక్రమాల కేసుల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, మంత్రులు, కేసీఆర్ కుటుంబంపై కేసులు పెడతామని, జైలుకు పంపుతామని, లక్ష కోట్లు వసూలు చేస్తామని చెప్పారన్నారు. కానీ ఇప్పటి వరకు ఒక్క కేసులో కూడా చర్యలు తీసుకోలేదన్నారు. మరి ఆ ఆరోపణలు ఏమయ్యాయి? దర్యాప్తు ఎక్కడికి పోయింది? ఇప్పుడు తమ అసమర్థతను దాచుకోవడానికి బీజేపీపై నెపం వేస్తున్నారని మండిపడ్డారు. అధికారంలోకి వచ్చిన పార్టీగా బాధ్యత కాంగ్రెస్‌దేనని, వేరే వాళ్లపై నెట్టడం సరైంది కాదని, తెలంగాణ ప్రజలకు హామీలు ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ.. అమలు చేయాల్సిన ప్రజాస్వామ్య బాధ్యత కూడా కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు. తెలంగాణలో ఇచ్చిన హామీలను గాలికొదిలేసి ఏ రాష్ట్రంలో ఎన్నికలు జరిగినా అక్కడ వాలిపోతూ.. అక్కడి ప్రజలను మభ్య పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని, కానీ మహారాష్ట్ర, బిహార్ ఎన్నికల్లో ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా.. అక్కడి ప్రజలు కాంగ్రెస్‌కు కర్రు కాల్చి వాతపెట్టారని కిషన్‌రెడ్డి చెప్పారు.



## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్య తో పాటు క్రీడలను ప్రోత్సహిస్తుంది

### జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ...

**(గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్) ఏప్రిల్ 3**

జగిత్యాల ధరూర్ క్యాంప్ రామాలయం కళ్యాణ మండపం లో గురువారం జిల్లా స్థాయి కిక్ బాక్సింగ్ ఛాంపియన్షిప్ 2026 -27 పోటీలను జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ప్రారంభించారు. చదువుతోపాటు క్రీడల పట్ల శ్రద్ధ చూపిన విద్యార్థులు అన్ని రంగాల్లో రాణిస్తారన్నారు. తల్లితండ్రులతోపాటు స్వచ్ఛంద సంస్థలు సైతం క్రీడలను ప్రోత్సహించాలన్నారు.

క్రీడలతో మానసిక స్థైర్యం పెంపొందడమే కాకుండా, చదువు పట్ల మరింత శ్రద్ధ ఏర్పడుతుందన్నారు. జూన్ నెలలో జరగనున్న జాతీయ స్థాయి పోటీలలో పాల్గొని జగిత్యాల కు మంచి పేరు తేవాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ సభ్యులు చారి ,మంచాల కృష్ణ, టీవీ సూర్యం, సిరిసిల్ల శ్రీనివాస్ , కోచ్ రామాంజనేయులు, సంతోష్, క్రీడాకారులు పాల్గొన్నారు.



## సిపిఐ నాయకులు చాడ వెంకట్ రెడ్డి కి వినతి పత్రం అందజేసిన రాష్ట్ర బీసీ సంఘం నాయకులు...

**(గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల జిల్లా స్టాఫ్ రిపోర్టర్) ఏప్రిల్ 3**

ఉత్తరా తెలంగాణ రాష్ట్రంలో కురిసిన అకాల వర్షాలతో (98) మండలాలలో 42వేల 824 ఎకరాలలో పంటనష్టం వాటిల్లింది. పంట చేతికచ్చే సమయంలో అకాల వర్షాలతో పంట నేలకొరగడంతో రైతన్నలకు తీవ్ర నష్టం కలిగింది. కావున రాష్ట్రప్రభుత్వం క్షేత్ర స్థాయిలో అధికారులతో సర్వేలు చేయించి నష్టపోయిన రైతన్నలకు నష్టపరిహారంగా ఎకరాకు 25,000/- రూపాయలు చెల్లించాలని బిసి సంఘం డిమాండ్ చేస్తున్నది. ఆరుగాలం శ్రమించి పండించిన పంటలు ఒక్కరాత్రి కురిసిన వానతో తడిసి ముద్దయి, నేలకొరిగినాయి. 98మండలాలలో ఎకరాల కొద్ది మామిడి, వరి, మొక్కజొన్న, నువ్వు, పసుపు, సజ్జలతో పాటు కూరగాయలకు నష్టం వాటిల్లినది. ఐ.కె.పి. సెంటర్లకు తరలించిన వరిధాన్యం కూడా తడిసిపోయి రైతన్నలు రోడ్డున పడ్డారు. పంటభీమా పథకమును అమలు చేయడంలో అటు కేంద్ర ప్రభుత్వం, ఇటు రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడంతో ఇలాంటి ప్రకృతి వైపరీత్యాలతో నష్టపోయిన రైతులకు తీవ్రంగా నష్టం వస్తుంది. కావున పంటభీమా పథకాన్ని రాష్ట్రంలో అమలు అయ్యేలా తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాము అని తెలంగాణ రాష్ట్ర బీసీ కార్యదర్శి ముసిపట్ల లక్ష్మి నారాయణ, జగిత్యాల జిల్లా , విశ్వ బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు టీవీ సత్యం , జగిత్యాల పట్టణ విశ్వ బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు సంకోజి వెంకట రమణ, తెలంగాణ వంజరి సంఘం జాయింట్ సెక్రటరీ ఆరె శంకర్, తెలంగాణ రాష్ట్ర బీసీ కోర్డినేటర్ హృషి కేష్, సాల్వేర్ రాజేశం, పిండేరి శ్రవణ్, పాపాన్క శ్రీనివాస్, ధాత్రిక శ్రీనివాస్, రాపర్తి రవి, బందెల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## భక్తులకు చల్లని త్రాగునీరు అందించేందుకు భీమేశ్వర ఆలయంలో చలివేంద్రం ప్రారంభం

**(కవ్వాల సురేందర్, ప్రజాతీర్పు, వేములవాడ) ఏప్రిల్ 3**

వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని భక్తులకు చల్లని త్రాగునీరు అందించే ఏర్పాట్లు చేశారు. ఆలయంలో ఏర్పాటు చేసిన జల ప్రసాద కేంద్రం ప్లాంట్ ద్వారా కూలర్లకు నల్లల ద్వారా త్రాగునీరు అందిస్తూ భక్తులకు సౌకర్యం కల్పిస్తున్నారు. అలాగే సేవా వాలంటీర్ల సహకారంతో అవసరమైన ప్రాంతాల్లో కూల్ బబుల్స్ ఏర్పాటు చేసి భక్తులకు సులభంగా నీరు అందే విధంగా చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో నటరాజ స్వామి విగ్రహం వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆలయ ఈవో శ్రీమతి రమాదేవి గారు ప్రారంభించారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ఆలయ పరిసరాల్లోని ఇతర ప్రాంతాల్లో కూడా అవసరాన్ని బట్టి మరిన్ని చలివేంద్రాలు ఏర్పాటు చేస్తామని ఈవో తెలిపారు. ఆలయానికి వచ్చే భక్తులకు, అలాగే విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి త్రాగునీరు అందుబాటులో ఉండేలా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, సేవా వాలంటీర్లు పాల్గొన్నారు.

## భారత్‌కు వస్తున్న చమురు ట్యాంకర్ చైనాకు మళ్లింపు

అమెరికా ఆంక్షలకు గురైన ఇరాన్ ముడి చమురు తీసుకెళ్తున్న ఒక చమురు ట్యాంకర్ ప్రయాణం మధ్యలో దారి మళ్లించుకొని భారత్‌కు కాకుండా చైనా దారి పట్టింది. గత ఏడేండ్లలో ఇలా జరగడం ఇది తొలిసారి. నౌకల కదలికలను పర్యవేక్షించే ఓ సంస్థ కథనం ప్రకారం.. పింగ్ షన్ అనే ట్యాంకర్ ఈ వారం ప్రారంభంలో గుజరాత్‌లోని వడినార్‌కు రావాల్సి ఉంది. అయితే అది చైనాలోని డాంగ్‌ఇంగ్‌ను గమ్య స్థానంగా చేసుకొన్నట్టు సంకేతాలను పంపుతున్నది. చాలా వాణిజ్య నౌకలకు తప్పనిసరి అయిన ట్రాకింగ్ వ్యవస్థ ఆటోమేటిక్ ఐడెంటిఫికేషన్ సిస్టమ్ సూచించే గమ్యస్థానమే అంతిమమైనదని.. ప్రయాణ సమయంలో అది ఎప్పుడూ మారకపోవచ్చని ఎలాంటి నిర్ధారణ లేదు.

# దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తి మనందరికీ ఆదర్శం

### తెలంగాణ భగత్ సింగ్ దొడ్డి కొమురయ్య

**(గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్) ఏప్రిల్ 3**



శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన దొడ్డి కొమురయ్య 99వ జయంతి కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్. లత తో కలిసి దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. లిఈ సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య తెలంగాణ సాయుధ పోరాటంలో కీలక పాత్ర పోషించిన మహానుభావుడని తెలిపారు. అణచివేతలకు వ్యతిరేకంగా ప్రజల హక్కుల కోసం ప్రాణత్యాగం చేసిన తొలి అమరుడిగా ఆయన చరిత్రలో నిలిచారని పేర్కొన్నారు. కొమురయ్య చూపిన ధైర్యం, త్యాగం, పోరాట స్ఫూర్తి నేటి యువతకు మార్గదర్శకమని అన్నారు. ప్రజల హక్కులు, సమానత్వం కోసం ఆయన చేసిన త్యాగాలను స్మరించుకుంటూ, ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టడం ద్వారానే నిజమైన నివాళి అర్పించినవారమవుతామని తెలిపారు. సమాజంలో న్యాయం, సమానత్వం నెలకొల్పేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్. లత మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య తెలంగాణ సాయుధ పోరాటంలో నేలరాలిన తొలి అమరుడిగా నిలిచారని పేర్కొన్నారు. నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా స్వేచ్ఛ కోసం, ఆత్మగౌరవం కోసం ప్రాణాలు పణంగా పెట్టిన మహా యోధుడని కొనియాడారు. ఆయన చూపిన ధైర్యం, త్యాగం, పోరాట స్ఫూర్తి నేటి తరానికి మార్గదర్శకమని అన్నారు. మహనీయులను కులం, వర్గం అనే పరిమితుల్లో చూడకుండా వారి ఆశయాలను అందరూ ఆదర్శంగా తీసుకొని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీ.సీ సంక్షేమ అధికారి సునీత, బీ.సీ సంఘాల ప్రతినిధులు, వివిధ స్థాయిల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

## బహుజన ఆత్మ గౌరవ ప్రతీక దొడ్డి కొమురయ్య

- మాజీమంత్రి టి. జీవన్ రెడ్డి
- తొలి జెడ్పీ చైర్మన్ దావ వసంత సురేష్.



**(గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్) ఏప్రిల్ 3**

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వీరుడు దొడ్డి కొమురయ్య గారి జయంతి సందర్భంగా శుక్రవారం జగిత్యాల పట్టణంలోని విజయపురి కాలనీలోనీ దొడ్డి కొమురయ్య విగ్రహానికి మాజీ మంత్రి జీవన్ రెడ్డి మరియు బిఆర్ఎస్ నాయకులతో కలిసి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించిన జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బహుజన ఆత్మగౌరవ ప్రతీక, నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని అన్నారు.బానిస సంకెళ్లను తెంచుతూ, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ప్రాణత్యాగం చేసిన వీరుడు మన దొడ్డి కొమురయ్య అని దొడ్డి కొమురయ్య స్ఫూర్తితో తెలంగాణ ఉద్యమం ప్రారంభించి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించిన నాయకుడు కేసీఆర్ అని అన్నారు. బి ఆర్ ఎస్ హయంలో కేసీఆర్ దొడ్డి కొమురయ్య ఆశయ సాధనాల అనుగుణంగా పని చేసిందని బిఆర్ఎస్ హయంలో దొడ్డి కొమురయ్య జయంతి వర్ధంతి కార్యక్రమాలు అధికారికంగా నిర్వహించారని అన్నారు.కులవృత్తాలను కోల్పోవద్దని కెసిఆర్ గొల్ల కురుమలకు గొర్లు పంపిణీ చేసి వారిని ఆర్థికంగా ఆదుకున్నాడని అన్నారు.ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో దొడ్డి కొమురయ్య ఆశయాలకు తూట్లు పొడిచే విధంగా బడ్జెట్ ప్రవేశపెట్టారని ఏ ఒక్క వర్గానికి సరైన నిధులు కేటాయించక దొడ్డు కొమురయ్య ఆశయాలను నీరుగార్చే విధంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు అయిల్నేని వెంకటేశ్వర్ రావు కౌన్సిలర్లు చెట్టె గంగాధర్, కౌన్సిలర్ కోరుకంటి రాము, తోట హరీష్, చల్గల్ సర్పంచ్ జున్ను రాజేందర్,నాయకులు దయాల మల్లారెడ్డి, చందా రాధా కిషన్ గంగాధర్ చిగుర్ల భగవాన్ రాజ్, మధుకర్, వంశీ బాబు ఆరుముల్ల మానస శివకుమార్ బొల్లరపు కళ్యాణి నవీన్ కురుమ సంఘం నాయకులు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



## కోడె ఆరోగ్యం పై ఆలయ ఈవో ప్రత్యేక శ్రద్ధ

**(కవ్వాల సురేందర్, ప్రజాతీర్పు, వేములవాడ) ఏప్రిల్ 3:**

వేములవాడలోని శ్రీరాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో భక్తులు స్వామివారికి ప్రీతిపాత్రమైన కోడె మొక్కులు చెల్లించుకునే ఆనవాయితీ కొనసాగుతోంది. శుక్రవారం ఆలయంలో నిర్వహణ కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్న సందర్భంగా ఆలయ ఈవో శ్రీమతి రమాదేవి గారు ఒక కోడె నీరసంగా ఉన్నట్లు గమనించారు. వెంటనే స్పందించిన , ఆ కోడెను ఆలయంలో విశ్రాంతి కోసం ఏర్పాటు చేసిన గోశాలకు తరలించి వెటర్నరీ డాక్టర్‌ను పిలిపించి వైద్య పరీక్షలు నిర్వహింపజేశారు. డాక్టర్ కోడె ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి తగిన చికిత్స అందించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో రమాదేవి గారు ఆలయ సిబ్బందికి, వెటర్నరీ వైద్యులకు కోడెల సంరక్షణ విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచనలు చేశారు. భక్తులు మొక్కుల రూపంలో తీసుకువచ్చే కోడెల ఆరోగ్యం మరియు సంరక్షణపై ఆలయ యాజమాన్యం ఎల్లప్పుడూ జాగ్రత్తలు తీసుకుంటుందని తెలిపారు. భక్తుల విశ్వాసాన్ని గౌరవిస్తూ కోడెలకు తగిన ఆహారం, విశ్రాంతి మరియు వైద్య సదుపాయాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. అలాగే ఆలయానికి తీసుకువచ్చే కోడెలు ఆరోగ్యంగా ఉండేలా భక్తులు ముందుగా జాగ్రత్తలు తీసుకోవాలని ఆలయ అధికారులు సూచించారు.

## కరీంనగర్ డెయిరీ ఆధ్వర్యంలో పుస్తె మట్టెలు అందజేత

**(వెగ్గళం రాధాకిషన్, ప్రజాతీర్పు ఇల్లంతకుంట) ఏప్రిల్ 3**



ఇల్లంతకుంట మండలంలోని తాళ్లపల్లి గ్రామానికి చెందిన పాడి రైతు పల్లె కమలాకర్ రెడ్డి పద్మ దంపతుల కుమార్తె అంజలి వివాహానికి కరీంనగర్ డైరీ ఆధ్వర్యంలో పుస్తె మట్టెలు అందించిన రూట్ సూపర్వైజర్ వెంకట్ రామ్ రెడ్డి.ఈ సందర్భంగా మాట్లాడుతూ కరీంనగర్ డైరీ అనేక సంక్షేమ కార్యక్రమాలు రైతుల కోసం అందిస్తున్నదని అన్నారు.అందులో భాగంగా కళ్యాణమస్తు పథకం కింద పాడి రైతు కుమార్తె కి పుస్తే మట్టెలు అందించామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీఐ అధ్యక్షుడు అబ్బు పద్మ నర్సింహారెడ్డి,సెక్రటరీ రాజిరెడ్డి, డైరెక్టర్లు పాల్గొన్నారు.

# ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది





- ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలి
- రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి

**నిర్మల్ ఏప్రిల్ 2 (ప్రజాతీర్పు)**

ఆలయాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి అన్నారు. ఈనెల 6వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాసర పర్యటన సందర్భంగా, ఆయన, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ రాష్ట్ర ఉర్దూ ఆకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందన్ లతో కలిసి బాసరలో ఏర్పాట్లను పరిశీలించారు. ముందుగా బాసరకు చేరుకున్న ప్రభుత్వ సలహాదారు, తదితరులకు కలెక్టర్ అభిలాష అభినవ్ పూల ముక్కలు అందించి స్వాగతం పలికారు. దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి, ముఖ్యమంత్రి ఆలయంలో పూజలు నిర్వహించే ప్రాంతం, అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసే ప్రాంతాలు పరిశీలించారు. ఏర్పాట్లపై అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. అనంతరం ఆలయ అతిథిగృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం బాసర ఆలయ అభివృద్ధికి చిత్తశుద్ధితో ఉందని అన్నారు. బాసర తో పాటు, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆలయాలు అన్ని అభివృద్ధిపరిస్తుందని పేర్కొన్నారు. ఇందులో భాగంగానే ఈ నెల అరవ తేదీన ముఖ్యమంత్రి ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్నారని చెప్పారు. దేశం నలుమూలల నుంచి బాసరకు ఎంతో మంది భక్తులు వస్తారని, ఆ భక్తులకు ఇబ్బందులు కలుగకుండా, దర్శనాలు సౌకర్యవంతంగా పూర్తయ్యేలా తగిన సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి బాసర పర్యటనకు అధికారులంతా సమన్వయంతో పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్,కలెక్టర్ వెంకటేశ్వర్లు, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆలయ ఈవో విజయరామారావు, తహసిల్దార్ పవన్ చంద్ర, నిర్మల్ మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం ప్రాజెక్ట్ ఉత్తర తెలంగాణకే కాదు రాష్ట్రానికి ఆధారం

**మాజీమంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి**

**(గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్) ఏప్రిల్ 3**



జగిత్యాల పట్టణం లో శుక్రవారం మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి ఆయన స్వగృహంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. పార్లమెంట్ సమావేశాల్లో కేంద్ర జల వనరుల శాఖ మంత్రి సీ ఆర్ పాటిల్ కాళేశ్వరం ప్రాజెక్ట్ లక్ష కోట్లు కొట్టుకుపోయింది అని అనడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. మేడిగడ్డ, అన్నారం, సుందిల్ల బ్యారేజ్ లు ఒక భాగం మాత్రమే. మూడు బ్యారేజ్ లు పునరుద్ధరించాలంటే 500 వందల కోట్లు మాత్రమే అయ్యే అవకాశం ఉంది. ప్రాణహిత నది జలాలను వినియోగించునేవిధముగా ప్రభుత్వం ఆలోచించడం లేదు. ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి తుమ్మడి హేట్టి వద్ద 152 మీటర్ల నిర్మాణం చేసి, ఒక లిఫ్ట్ ద్వారా ఎల్లం పల్లికి నీటిని తరలించాలని ప్రయత్నం చేస్తే, 152 మీటర్లు మహారాష్ట్ర అంగీకరించలేదు. ప్రాణహిత గోదావరి కలిసే చోట 100 మీటర్ల దిగువన మేడిగడ్డ, అన్నారం సుందిల్ల నిర్మాణం చేసి, వినియోగంలోకి తీసుకువచ్చిన, నిర్మాణ లోపమా.నిర్వహణ లోపమా కారణం ఏదైనా.. పిల్లర్లు కుంగి పోయి,రెండేళ్లు గడిచిపోయాయి. కాళేశ్వరం ప్రాజెక్ట్ ఉత్తర తెలంగాణకే కాదు యావత్ రాష్ట్రానికి ఆధారం. హైదరాబాద్ దాహార్తి తీర్చడంతో పాటు, పారిశ్రామిక అవసరాలకు, ముసి ప్రక్షాళన కూడా ప్రాణహిత పై ఆధార పడబోతున్నాం. కడెం, ఎస్ ఆర్ ఎస్ పి నుండి 100 టీ ఎం సి లు నీటి లభ్యత ఉండే అవకాశం ఉంది. అదృష్టం కొద్ది వాతావరణం అనుకూలంగా ఉంది. ఉమ్మడి రాష్ట్రంలో తుమ్మడి హేట్టి బ్యారేజ్ తవ్విన కాలువలను రీ డిజైన్ చేయాలని కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికలో కూడా చేర్చింది యావత్ తెలంగాణకు ఆధారమైన ప్రాణహిత నది జలాలను వినియోగించుకునేందుకు కనీసం డిజైన్ కూడా రూపొందించలేదు. బడ్జెట్ లో కేవలం 152 కోట్లు మాత్రమే కేటాయించారు. నేషనల్ డామ్ సేఫ్టీ అథారిటీ నివేదిక సమర్పించి ఏడాది గడుస్తున్న, మేడిగడ్డ పునరుద్ధరించేందుకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు. మేడిగడ్డ కాంట్రాక్టర్ మరమతు చేసే బాధ్యత ఉంది. కాంట్రాక్టర్ మరమతు చేయనట్లయితే రాష్ట్ర ప్రభుత్వమే మరమతులు చేపట్టాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉంది. మేడిగడ్డ పునరుద్ధరణ పై ప్రభుత్వం ఏం ఆలోచన చేస్తుంది. మేడిగడ్డ, అన్నారం, సుందిల్ల మూడు బ్యారేజ్ ల నిర్మాణ వ్యయం 8 వేల కోట్లు మాత్రమే.. కిషన్ రెడ్డి విమర్శనాత్మకంగా చూడడమే తప్పా నిర్మాణాత్మకంగా నీటిని వినియోగించుకునేల ఆలోచించకపోవడం దురదృష్టకరం. వాతావరణం అనుకునించకుంటే తెలంగాణ ఎడారిగా మారే ప్రమాదం ఉంది. మేడిగడ్డ, అన్నారం, సుందిల్ల ప్రజల సొత్తు.. ఎస్ ఎల్ బి సి కుంగిపోయి, కార్మికులు మృతి చెందారు.. అది వదిలేస్తారా.. నిర్మాణం చేసేందుకు ప్రభుత్వ ఆలోచన చేస్తున్నారు కదా.. మేడిగడ్డ పునరుద్ధరణ గురించి ఎందుకు ఆలోచించడం లేదు.. విమర్శ ఒక భాగం మాత్రమే కావాలి.. విమర్శనే జవాబు కాదు..మేడిగడ్డ పునరుద్ధరించాలని, వినియోగంలోకి తీసుకు రావాలని ఆలోచించాలి. రాబోయే రెండేళ్ల లో తు మ్మ డి హెట్టీ వద్ద బ్యారేజ్ నిర్మాణం సాధ్యం కాదు.. మేడిగడ్డ పునరుద్ధరణ చేపట్టకపోతే దాదాపు 18 లక్షల ఎకరాలు, హైదరాబాద్ పారిశ్రామిక అవసరాలు తీరేదేలా... మేడిగడ్డ అన్నారం సుందిల్ల పునరుద్ధరణ చేపట్టకపోవడంతో..మన నీళ్లు పోలవరం ప్రాజెక్ట్ కు చేరుకున్నాయి. నిర్మాణాత్మకంగా వ్యవహరించాల్సిన ప్రభుత్వం నిర్లక్ష్యంగా పునరుద్ధరణ చేపట్టకపోతే తెలంగాణ సమాజం క్షమించదు. తక్షణమే ప్రభుత్వం మేడిగడ్డ, అన్నారం, సుందిల్ల పునరుద్ధరణకు చర్యలు చేపట్టాలి అని ప్రభుత్వానికి జీవన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. గతంలో మార్పు రావాలి.. కెసిఆర్ పోవాలి అని పదేళ్ల తర్వాత ప్రజల్లో మార్పు వస్తే ఇప్పుడు పరిస్థితి మారింది. రెండేళ్లలో ఇప్పుడు మార్పు రావాలి రేవంత్ రెడ్డి పోవాలి అనే పరిస్థితి వచ్చింది. ప్రాణహిత నదీ జలాలను వినియోగించుకోకవడం, పునరుద్ధరించపోవడం రేవంత్ రెడ్డి నిర్లక్ష్య పాలనకు నిదర్శనం. ఏ పార్టీలో చేరాలనేది అభిమానుల ఆలోచనలకు అనుగుణంగా నిర్ణయం తీసుకుంటాను. బీజేపీ, బీఆర్ఎస్ నాయకులకు నా పై ఉన్న అభిమానానికి కృతజ్ఞతలు. గంగారెడ్డి నీ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియామకం చేసేందుకు ముఖ్యమంత్రి ఆమోదం తెలిపిన తర్వాత అమలు చేయలేదు. కారణం ఏదైనా నా సహచరుడిని కోల్పోయాను. నేను ఇప్పుడు కాంగ్రెస్ లో లేను.. నా అడ్డు తొలగించుకోవాలని నామినేటెడ్ పోస్టులు భర్తీ జాప్యం చేసినట్లు కనపడుతుంది అని విలేకరులు ఆడినా ప్రశ్నకు సమాధానం చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు దుర్గయ్య, సర్పంచ్ జున్ను రాజేందర్, న్యాయవాది పుప్పాల అశోక్, చందా రాధకిషన్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో భక్తుల సౌకర్యాలపై ఈవో పర్యవేక్షణ

**(కవ్వాల సురేందర్, ప్రజాతీర్పు, వేములవాడ) ఏప్రిల్ 3**

వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో ఆలయ ఈవో శ్రీమతి ఎల్. రమాదేవి గారు శుక్రవారం ఆలయాన్ని సందర్శించి పర్యవేక్షణ నిర్వహించారు. హాలిడేస్ సందర్భంగా ఆలయంలో భక్తుల రద్దీ ఎక్కువగా ఉండటంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాటు చేసిన సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన భక్తులతో మాట్లాడి వారికి ఇంకా ఎలాంటి సౌకర్యాలు అవసరమో అడిగి తెలుసుకున్నారు. వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకుని చిన్నపిల్లలు ఎండలో ఎక్కువసేపు తిరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. అలాగే ఆలయంలో తాగునీరు, విశ్రాంతి ఏర్పాట్లు, క్యూలైన్ నిర్వహణ వంటి అంశాలను పరిశీలించి భక్తులకు సౌకర్యవంతమైన దర్శనం కల్పించాలని సంబంధిత సిబ్బందికి ఈవో సూచించారు.

## నౌకా దళం.. మరింత బలం

నౌకా దళం.. మరింత బలం భారత నౌకా దళం అమ్ముల పొదిలోకి శుక్రవారం రెండు సరి కొత్త అస్త్రాలు చేరాయి. ఐఎన్ఎస్ తారాగిరిని కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ విశాఖపట్నంలో ప్రారంభించారు. భారత నౌకా దళం అమ్ముల పొదిలోకి శుక్రవారం రెండు సరి కొత్త అస్త్రాలు చేరాయి. ఐఎన్ఎస్ తారాగిరిని కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ విశాఖపట్నంలో ప్రారంభించారు. ఇది ప్రాజెక్ట్ 17ఎ కింద రూపొందించిన అత్యాధునిక యుద్ధ నౌక. అరిదమన్ అనే అణు సామర్థ్యం కలిగిన జలాంతర్గామిని కూడా రాజ్‌నాథ్ విశాఖలో లాంఛనంగా ప్రారంభించారు. ఇది అణు శక్తి కలిగిన ఖండాంతర క్షిపణులను మోసుకెళ్లగలదు.



## మహనీయుల విగ్రహాల ముసుగులు తొలగించండి

**తిమ్మాపూర్ రాజకీయ, ప్రజాసంఘాల జెఏసి**

**(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) ఏప్రిల్ 3**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రం ఆర్టీసి బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన బాబు జగ్జీవన్ రామ్, అంబేద్కర్ విగ్రహాలకున్న ముసుగులను వెంటనే తొలగించాలని తిమ్మాపూర్ మండల రాజకీయ, ప్రజాసంఘాల జెఏసి సభ్యులు డిమాండ్ చేశారు. జేఏసీ సభ్యుల సమావేశంలో పాల్గొన్న నేతలు మాట్లాడుతూగత మూడేళ్లుగా ముసుగులతో ఉండటం వల్ల ప్రజాస్వామ్య వాదులకు చాలా అవమానం జరుగుతుందని అన్నారు. ఈనెల 5 న స్వర్గీయ మాజీ ఉప ప్రధాని జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ భవన్ లో నిర్వహించే ఉత్సవాలకు మండలంలోని అంబేద్కర్ వాదులు, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన కార్యకర్తలు, బహుజన నాయకులు ప్రతీ ఒక్కరూ హాజరుకావాలని కోరారు. విగ్రహాల ముసుగుల తొలగించే విషయంలో ఒక కార్యాచరణ రూపొందించుకుందామని జెఏసి సభ్యులు మాతంగి శంకర్ సుగుర్తి జగదీశ్వరాచారి వంతడుపుల సంపత్ కనకం రాములు పేర్కొన్నారు.ఈ సమావేశంలో సముద్రాల లక్ష్మణ్ కొయ్యడ మురళి హరీష్ ఎల్కపల్లి లక్ష్మణ్ పొన్నాల చిరంజీవి జె ప్రణయ్ ఆకుల శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కన్వీనర్ గా సముద్రాల లక్షణ్ తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం (1033) కరీంనగర్ జిల్లా కన్వీనర్ గా తిమ్మాపూర్ మండలం మొగిలిపాలెం గ్రామానికి చెందిన సముద్రాల లక్ష్మణ్ ను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షులు జెబి రావు తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు.ఉన్నత చదువులు చదువుకున్న లక్ష్మణ్ అంబేద్కర్ భావజాలాన్ని గ్రామాల్లో ప్రచారం చేయడంలో ముందంజలో ఉన్నాడని గుర్తించిన రాష్ట్ర నాయకత్వం ఈ భాద్యతలను అప్పగించినట్లు పేర్కొన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అనుసరించి భారత దేశ పరిపాలన జరుతుందని కావున ఎక్కడ కూడా ప్రజలు అసమానతలకు గురికావద్దనే విషయాన్ని ప్రజలకు తెలిసేలా అవగాహన చేయాల్సిన భాద్యత తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం ప్రతినిధులపై ఆదారపడి ఉన్నదని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా సంఘం గౌరవ అధ్యక్షులు కనకం రాములు అభినందనలు తెలిపారు.

# జగ్జీవన్ రామ్ జయంతి పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే మేడిపల్లి

**(వకుళాభరణశీ భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) ఏప్రిల్ 3**



ఎప్రిల్ 5న జరుగనున్న భారత మాజీ ఉప ప్రధాని స్వర్గీయ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతిని పురస్కరించుకొని స్థానిక ఆర్ఆండబి అతిథి గృహంలో శు క్రవారం చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ డిసిసి అధ్యక్షులు, జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్ మేడిపల్లి సత్యం అడిషనల్ కలెక్టర్, పోలీస్ కమిషనర్, ఆర్డిఓ పలువురు దళిత నేతలతో కలిసి బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాల పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మేడిపల్లి సత్యం మాట్లాడుతూ ఈనెల 5 వ తేదీన కరీంనగర్ సివిల్ హాస్పిట్ సమీపంలో జగ్జీవన్ రామ్ చౌరస్తా వద్ద తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పక్షాన అధికారికంగా నిర్వహించనున్న జగ్జీవన్ రామ్ 119వ జయంతి ఉత్సవాలకు జిల్లాలోని దళిత సంఘాల నాయకులు, సభ్యులతో పాటు ప్రతి దళిత బిడ్డ తరలి రావాలని విజ్ఞప్తి చేశారు. ఉదయం 9గంటల నుండి ప్రారంభమయ్యే ఈ కార్యక్రమంలో యంపి, మంత్రులు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీ లతో పాటు రాజకీలకు అతీతంగా అన్ని పార్టీల ప్రజా ప్రతినిధులు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరినారు.పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో కార్యనిర్వహణ అధ్యక్షురాలు గంటల రేణుక క్యాదాసి ప్రభాకర్ దళిత సంఘాల నాయకులు సుద్దాల లక్ష్మణ్ గజ్జెల ఆనంద రావు గడ్డం నాగరాజు కొండ స్వరూప సతీష్ కుమార్ చిలుమల నవీన్ కుమార్ ఎర్రోళ్ల ప్రశాంత్ చామపెల్లి చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.




## హిందూ సమ్మేళనం విజయవంతం చేయండి

**శ్రీయజ్ఞవరాహ స్వామి హిందూ సమ్మేళన సమితి**

**(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) ఏప్రిల్ 3**

స్థానిక హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఈనెల 7న తలపెట్టిన హిందూ సమ్మేళనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని శ్రీయజ్ఞవరాహ స్వామి హిందూ సమ్మేళన సమితి పిలుపు నిచ్చింది. శుక్రవారం శ్రీ యజ్ఞ వరహస్వామి హిందూ సమ్మేళన సమితి బాధ్యులు ఆహ్వాన పత్రికను రిలీజ్ చేసి ఇంటింటికి పంపిణీ చేసేశారు. ఈ సందర్భంగా సమ్మేళన సమితి బాధ్యులు మాట్లాడుతూ హిందువులలో ఐక్యత, సంఘటితశక్తి నీ చాటి చెప్పడానికి హిందూ సమ్మేళనం వేదిక కాబోతుందన్నారు. ప్రతి హిందువు స్వచ్ఛందంగా ఈ కార్యక్రమంలో పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీ యజ్ఞవరాహ స్వామి హిందూ సమ్మేళన సమితి అధ్యక్షులు సిఏ చోలేటి రమేష్ కార్యదర్శి గంద్ర సత్యనారాయణ, కోశాధికారి విభాగ సహాయ వ్యవస్థ ప్రముక్ దావులూరి మురళీధర్ బస్తీ ప్రముక్ రాంరెడ్డి మండల వ్యవస్థ ప్రముఖ్ తాడేం ఐలయ్య కార్యవాహ లక్ష్మీనారాయణ ప్రముఖ సిఏ ఐశ్వరలక్ష్మి జలజ మాతాజీ సురేఖ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ సలహాదారును నరేందర్ రెడ్డిని కలిసిన ప్రణవ్..

- డంప్ యార్డ్ ప్రతిపాదన హుజూరాబాద్ నుండి వెనక్కి తీసుకోండి.
- వారంలో రెండోసారి ఈ విషయంపై చర్చ..

**జమ్మికుంట, ఏప్రిల్ 03 (ప్రజాతీర్పు)**

హుజూరాబాద్ పట్టణ పరిధిలోని సిర్సపల్లి శివారులో నిర్మించ తలపెట్టిన డంప్ యార్డ్ ప్రతిపాదన వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వ సలహాదారు,రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ ని కలిసి దాని వల్ల వచ్చే అనర్థాలను,ఇతర ప్రాంతాలకు తరలిస్తే ప్రజలకు ఎంత ఉపయోగమో వివరించారు హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్.ఈ ప్రాంతం వ్యవసాయానికి మూలాధారమని ప్రజల మనోభావాలు అర్థం చేసుకొని,ఈ వేస్ట్ టు ఎనర్జీ యార్డుతో జనాలతో పాటు,వాటి వ్యర్థాల వల్ల పంట పొలాలకు కూడా ఇబ్బందులు తలెత్తుతాయని తెలిపారు.జనావాసాల మధ్య కాకుండా వేరేచోటుకి దీన్ని మార్చాలని కోరారు.ఈ విషయమై ఇప్పటికే వారంలో రెండవ సారి కలిశామని దీనిపై ఎలాంటి ముందుకు వెళ్లొద్దని,సీఎం దృష్టికి ఈ విషయం తెలపాలని కోరారు.సానుకూలంగా స్పందించిన ఎంపీ ఈ విషయమై చర్చిస్తామని భరోసా కల్పించారు.

## మెదక్ జిల్లా నిజాంపేట్ మండలం కేంద్రంలో ఘనంగా దొడ్డి కొమరయ్య జయంతి

**మాసాయిపేట్ (వంజరపు ఎల్లం) , ఏప్రిల్ 3 (ప్రజాతీర్పు)**



ఈరోజు మెదక్ జిల్లా నిజాంపేట మండల కేంద్రంలో గొల్ల కురుమ భవనంలో దొడ్డి కొమురయ్య జయంతి ఘనంగాలి జరుపుకోవడం జరిగింది ఈ సందర్భంగా మెదక్ జిల్లా మహనీయుల ఉత్సవాల కమిటీ చైర్మన్ దుబాష్ సంజీవ్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటానికి స్ఫూర్తి - తొలి అమరుడు దొడ్డి కొమరయ్య. అని ఆయన కొనియాడారు తర్వాత జిల్లా మహనీయుల ఉత్సవాల వైస్ చైర్మన్ గరుగుల శ్రీనివాస్ మాట్లాడుతూ లిభూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి నుండి విముక్తి కోసం పోరాడి అమరత్వం పొందిన వీరుడు దొడ్డి కొమరయ్య లివారి పోరాట చరిత్రను భావితరాలకు చాటిచెప్పేలా... దొడ్డి కొమరయ్య జయంతి, వర్ధంతులను అధికారికంగా నిర్వహించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం వారిని గౌరవించుకుంది. లిదొడ్డి కొమరయ్య జయంతి సందర్భంగా వారికి ఘన నివాళు లు ఈ యొక్క కార్యక్రమంలో నిజాంపేట గొల్ల కురుమ నాయకులు సెనగపల్లి రాజ్యం పెద్దబావులు కురుమ ఇస్తారు సెనగపల్లి రాజయ్య చిన భాగయ్య బండారి ఎల్లం పెద్ద ఎత్తున బహుజన నాయకులు హాజరైనారు.

## క్షిపణి శకలాలు పడి.. అబుదాబిలో ఐదుగురు భారతీయులకు గాయాలు

యూఏఈ రాజధాని అబుదాబిలో మరో ఐదుగురు భారతీయులు గాయపడ్డారు. క్షిపణి శకలాలు పటడంతో 12 మందికి గాయాలయ్యాయి. వీరిలో ఐదుగురు భారత పౌరులు కాగా, మిగతా వారు నేపాల్ జాతీయులు. (5 ×అఽఱఖుఅం ఱఅయిబతీవస ఱఅ౼ూఎబ ణష్ట్రుఎఱ) శుక్రవారం అబుదాబిలోని గ్యాస్ ప్లాంట్‌పై ఇరాన్ దాడి చేసింది. ఆ క్షిపణులను ఎయిర్‌ఢిఫెన్స్‌తో అడ్డుకున్నట్లు యూఏఈ అధికారులు తెలిపారు. అజ్బాన్ ప్రాంతంలో క్షిపణి శకలాలు పడినట్లు పేర్కొన్నారు. కాగా, క్షిపణి శకలాలు పడటంతో 12 మంది వ్యక్తులు గాయపడినట్లు అబుదాబి మీడియా కార్యాలయం తెలిపింది. ఐదుగురు భారతీయులు, ఆరుగురు నేపాల్ జాతీయులు స్వల్పంగా గాయపడినట్లు పేర్కొంది. మరో నేపాల్ జాతీయుడు తీవ్రంగా గాయపడినట్లు వెల్లడించింది. ఆ ప్రాంతంలో సహాయక చర్యలు చేపట్టారని, గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు అబుదాబి మీడియా వెల్లడించింది.




## తోటపల్లి ప్రాథమిక పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు

**హుస్నాబాద్ ఏప్రిల్ 03 (ప్రజాతీర్పు)**

హుస్నాబాద్ మండలం తోటపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఐదో తరగతి చదువుతున్న విద్యార్థులు వీడ్కోలు కార్యక్రమం మరియు పాఠశాల వార్షికోత్సవ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ బంక లక్ష్మీ చందు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... పిల్లలు చిన్ననాటి నుండే ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకుని దానికి అనుగుణంగా క్రమశిక్షణతో కృషి చేస్తే ఉన్నత స్థానాలు సాధించగలరని తెలిపారు. అలాగే తల్లిదండ్రులు, గురువులు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. అనంతరం పాఠశాల విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా నృత్యాలు ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. ఆటలు, పాటలతో కార్యక్రమం సందడిగా కొనసాగింది. ఐదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులకు కేక్ కట్ చేసి తినిపించి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, పాఠశాల హెచ్ఎం గాంధీ, ఉపాధ్యాయులు గాజుల భాగ్యలక్ష్మి, పోషవేణి రాధిక, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



## కాంట్రాక్టర్ కూలీలపై దాడి

- ఒకరికి తీవ్ర గాయం.. కేసు నమోదు
- ఎస్సై పృథ్వీధర్ గౌడ్

**హుస్నాబాద్ ?చిగురుమామిడి, ఏప్రిల్ 03 (ప్రజాతీర్పు)**

చిగురు మామిడి మండలంలోని బొమ్మనపల్లి గ్రామంలో ప్రభుత్వ సిసి రోడ్డు పనులు నిర్వహిస్తున్న కూలీలపై ఒక వ్యక్తి వీరంగం సృష్టించాడు.పనులు ఎందుకు చేస్తున్నారంటూ కూలీలపై దాడికి దిగడంతో ఒకరు తీవ్రంగా గాయపడ్డారు. ఎస్సై పృథ్వీధర్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం... ?సైదాపూర్ మండలం బొమ్మకల్ గ్రామానికి చెందిన రుద్రారపు ఎల్లయ్య (55), మరో ఎనిమిది మంది కూలీలతో కలిసి కాంట్రాక్టర్ మాధవరెడ్డి వద్ద పని చేస్తున్నారు. గత నెల 26న బొమ్మనపల్లిలో సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం, వీరంతా అక్కడే ఉండి పనులు నిర్వహిస్తున్నారు.గురువారం సాయంత్రం 5 గంటల సమయంలో కూలీలు పనిలో నిమగ్నమై ఉండగా, అదే గ్రామానికి చెందిన మామిడి రమేష్ అనే వ్యక్తి అక్కడికి చేరుకున్నాడు. మా ఇంటి పక్కన రోడ్డు ఎందుకు వేస్తున్నారు? అంటూ అసభ్య పదజాలంతో దూషిస్తూ కూలీలపై దాడికి దిగాడు. పక్కనే ఉన్న రాళ్లతో ఎల్లయ్యపై విసిరికొట్టడంతో ఆయన ఎడమ చేతికి తీవ్ర గాయమైంది. అంతటితో ఆగకుండా, అక్కడే ఉన్న సలాకల చువ్వతో కూలీల స్కూటీని కొట్టి ధ్వంసం చేయడంతో వాహనం అద్దాలు, డూమ్ పగిలిపోయాయి.తమను ఎందుకు కొడుతున్నారని ప్రశ్నించగా.. ఏ ఊరు నుంచి వచ్చారురా మీరు? ఇక్కడికి బతకడానికి వచ్చి మాకే ఎదురు మాట్లాడుతున్నారా? అంటూ బహిరంగంగా అందరి ముందు అవమానించినట్లు బాధితులు వాపోయారు. తాము ప్రభుత్వ పనుల్లో భాగంగానే రోడ్డు వేస్తున్నామని చెప్పినా వినకుండా, కూలీల సామాన్లను సైతం ధ్వంసం చేశాడని బాధితుడు ఎల్లయ్య ఫిర్యాదులో పేర్కొన్నారు.?బాధితుడు శుక్రవారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిందితుడు మామిడి రమేష్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పృథ్వీధర్ గౌడ్ తెలిపారు.




## అలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చలివేంద్రం

**(వకులాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) ఏప్రిల్ 3**

అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 137ఏ కరీంనగర్ ఆధ్వర్యంలో స్థానిక డాక్టర్స్ వీధిలో శుక్రవారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. చల్లటి నీళ్లతో ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రాన్ని అలయన్స్ క్లబ్ ఉమ్మడి జిల్లా కేబినెట్ సెక్రటరీ కాటుకూరి సుధాకర్ తన సొంత కర్చులతో ప్రారంబించారు. అలాగే 2026 - 27 కు సంబంధించి జిల్లా 137 ఏ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కొంజర్ల మహేష్ జిల్లా గవర్నర్ గా, సుద్దపల్లి ప్రసాద్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ 1గా, ఎం విద్యాసాగర్ రెడ్డి వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ 2, పశీడుగ నాగరాజు డిసిఎస్ కటుకూరి సుధాకర్ జాయింట్ డిసిఎస్ సోమవారపు వెంకన్న డిసిటీ పుల్లాల శ్యామ్ ను డిస్ట్రిక్ట్ పిఆర్ఓగా ఎనుకున్నారు. నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారశీ ఏప్రిల్ 19న స్థానిక ఐఎంఏ హాల్ లో జరుగుతుంది. ఈ కార్యక్రమశీ డాక్టర్ ఏ శ్రీనివాస్ పిఐడి నేతృత్వంలో జరిగిశీది. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యంత వేగవంతశీగా అలయన్స్ క్లబ్ అన్ని దేశాలలో విస్తరిస్తోందని తెలిపారు. డాలర్ ను రూపాయి గా మార్చే సత్తా కలిగిన స్వదేశీ ఆర్గనైజేషన్ గా పేర్కొన్నారు. అనంతరం డిజి, విడిజి పిన్స్ ప్రధానశీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ ఏ శ్రీనివాస్ ఇంజనీర్ కోలా అన్నారెడ్డి ఈధా కుమారస్వామి గాలిపెల్లి నాగేశ్వరరావు సిహెచ్ వెంకటేశ్వర్లు గీకురు ఆంజనేయులు అల్లాడి ఆనంద్ కుమార్ టీవీ రావు బోడ్ల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మారనున్న గుడి చెరువు రూపురేఖలు






- మురుగు నీటి మళ్లింపునకు యుద్ధ ప్రాతిపదికన పైపులైన్ పనులు
- పట్టణ సుందరీకరణే లక్ష్యం: గుడి చెరువు పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్!

**(కవ్వాల సురేందర్, ప్రజాతీర్పు, వేములవాడ) ఏప్రిల్ 3:**

వేములవాడ మున్సిపాలిటీని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దే క్రమంలో పట్టణాభివృద్ధిపై పాలకవర్గం ప్రత్యేక దృష్టి సాదించింది. ముఖ్యంగా రాజన్న క్షేత్రానికి వచ్చే భక్తులకు ఆహ్లాదాన్ని పంచేలా గుడి చెరువును అభివృద్ధి చేసే పనులు వేగవంతమయ్యాయి. చెరువులోకి పట్టణంలోని మురికి నీరు చేరకుండా, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు గుడి చెరువు నుండి మూల వాగు వరకు చేపట్టిన అండర్ గ్రౌండ్ పైపులైన్ నిర్మాణ పనులను మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు శుక్రవారం పరిశీలించారు. ?ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, పవిత్రమైన గుడి చెరువు కలుషితం కాకుండా చూడటమే తమ ప్రథమ ప్రాధాన్యతని పేర్కొన్నారు. ఇందుకోసం ఎమ్మెల్యే చొరవతో భారీ నిధులతో డ్రైనేజీ మళ్లింపు పనులు చేపట్టామన్నారు. పనులు పూర్తయిన తర్వాత గుడి చెరువు పర్యాటక కేంద్రంగా మారుతుందని, పట్టణ సుందరీకరణలో ఇది కీలకమని ధీమా వ్యక్తం చేశారు. ?వార్డుల వారీగా సమస్యల పరిష్కారంతో పాటు పట్టణ ప్రాముఖ్యత ఉన్న ప్రాంతాలను ఆధునీకరిస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ తనిఖీలో వైస్ చైర్మన్ నరాల శేఖర్, 17వ వార్డు కౌన్సిలర్ ముత్యం, మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## అపర భద్రాద్రిలో చంద్ర రథోత్సవానికి పెద్ద రథం సిద్ధం

- ఇల్లందకుంటలో విస్తృత. ఏర్పాట్లు
- భారీ సంఖ్యలో హాజరుకానున్న భక్తులు
- ఆలయ కమిటీ చైర్మన్ ఇంగిలే రామారావు

**జమ్మికుంట ఏప్రిల్ 03 (ప్రజాతీర్పు)**

ఇల్లందకుంట అపర భద్రాద్రి శ్రీ సీతారామచంద్రస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా అత్యంత ముఖ్య ఘట్టం చంద్ర రథోత్సవం పెద్ద రథం నిర్వహణకు దేవస్థానం కమిటీ విస్తృత ఏర్పాట్లు చేసింది. ఆలయ కమిటీ చైర్మన్ ఇంగిలే రామారావు, ఆలయ కార్యనిర్వాహణ అధికారి సుధాకర్ కమిటీ సభ్యుల తో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. భక్తుల కోసం క్యూలైన్లు, ఎండ నుండి రక్షణకు వైట్ పాండాలు, త్రాగునీటి సదుపాయం, ప్రాథమిక వైద్య సేవలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. శుక్రవారం రాత్రి 11 గంటల నుండి శనివారం మధ్యాహ్నం 3 గంటల వరకు స్వామివారు చంద్రరథంపై ఆశీనులై భక్తులకు దర్శనమివ్వనున్నట్లు తెలిపారు. అనంతరం మధ్యాహ్నం 4 గంటల తరువాత ఒగ్గు కళాకారుల ప్రత్యేక ప్రదర్శనలు నిర్వహించనున్నారు. తరువాత భక్తుల జయజయధ్వానాల మధ్య పెద్ద రథోత్సవం దేవస్థానం మాడవీధుల గుండా ఘనంగా ఊరేగింపుగా సాగనుంది. ఈ ఉత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కరుణాకటాక్షాలు పొందాలని ఆలయ అధికారులు కోరారు. దేవస్థానానికి అన్ని ప్రాంతాల నుండి ఆర్టీసీ బస్సు సౌకర్యం కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు గోడిశాల పరమేష్ కిరణ్ చిరంజీవి గోపాల్ కిషన్ ఆలయ అధికారులు మోహన్ సురేందర్, మల్లారెడ్డి గ్రామ ప్రజలు రామ్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

## మేడిపల్లి తహసిల్దార్ గా వెంకట నరసింహారెడ్డి

**(మొక్క ఉపేందర్ ప్రజాతీర్పు హైదరాబాద్) ఏప్రిల్ 3**



మేడ్చల్ జిల్లా జిహెచ్ఎంసి ఉప్పల్ జోన్ ఘట్కేసర్ సర్కిల్ మేడిపల్లి మండలం నూతన తహసిల్దార్ గా ఎం వెంకట నరసింహారెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు ఆయన మేడ్చల్ - మల్కాజ్గిరి జిల్లా కలెక్టరేట్ లోని సి సెక్షన్ సి సెక్షన్స్ సూపరింటెండెంట్ గా విధులు నిర్వర్తించారు. ప్రస్తుతం ఇక్కడ తహసిల్దార్ గా పనిచేస్తున్న కృష్ణ చైతన్య మేడ్చల్ - మల్కాజ్గిరి జిల్లా సి-సెక్షన్ కు బదిలీ అయ్యారు.

## ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు

**చిగురుమామిడి ఎస్ఐ పృథ్వీరాజ్ గౌడ్**

**హుస్నాబాద్ చిగురుమామిడి ఏప్రిల్ 03 (ప్రజాతీర్పు)**



ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని చిగురుమామిడి ఎస్సై పృథ్వీరాజ్ గౌడ్ హెచ్చరించారు. శుక్రవారం సాయంత్రం గం.4 ప్రాంతంలో మండలంలోని కొండాపూర్ లో అనుమతి లేకుండా ఇందుర్తి వాగు నుండి ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ (ు+ 02 ు 1190) ను చాకచక్యంగా పట్టుకున్నారు. దీంతోపాటు డ్రైవర్ బుర్కి సందీప్, యజమాని ముక్కెర అనిల్ లపై కేసు నమోదు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు ఎస్సై వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్సై పృథ్వీరాజ్ గౌడ్ మాట్లాడుతూ... పోలీసుల మాటలు పెడ చెవిన పెట్టినా, అతి తెలివి ప్రదర్శించినా చర్యలు తీసుకోవడంలో వెనుకాలబోమన్నారు. కాబట్టి ముందస్తు అనుమతి తప్పనిసరిగా తీసుకుని ఉండాలన్నారు.

## జల్ పల్లి గ్రామంలో నూతన బొడ్రాయి ప్రతిష్టాపన వాల్ పోస్టర్ విడుదల

**(వై యాదగిరి ప్రజాతీర్పు మహేశ్వరం రిపోర్టర్) ఏప్రిల్ 03**



మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల్ శంషాబాద్ జిహెచ్ఎంసి డివిజన్ జల్ పల్లి సర్కిల్17 జల్ పల్లి గ్రామం లో.. గ్రామ ప్రజల ఆధ్వర్యంలో.. కోట మైసమ్మ బురుజు సమీపంలో బొడ్రాయి ప్రతిష్టాపన మరియు ఓబొడ్రాయి పండుగ ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో వేదా పండితులు మరియు గ్రామ ప్రజల సమక్షంలో తేదీ 3/5/ 2006. నుండి మూడు రోజుల పాటు బొడ్రాయి పండుగ జరుపుకోవాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు బైండ్ల పూజారిలు మరియు గ్రామ పెద్దలు చిన్నలు మహిళలు పాల్గొన్నారునిర్ణయించారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు బైండ్ల పూజారిలు మరియు గ్రామ పెద్దలు చిన్నలు మహిళలు పాల్గొన్నారు

# రవీంద్రభారతిలో దొడ్డి కొమురయ్య జయంతి ఉత్సవాలు

- ట్యాంక్ బండ్ పై దొడ్డి కొమురయ్య విగ్రహం పెట్టాలి.
- దొడ్డి కొమురయ్య త్యాగం తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తుంది.
- ప్రభుత్వ విప్,అలేర్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య.

**హైదరాబాద్ఏ ప్రిల్ 3 (ప్రజాతీర్పు)**



తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య త్యాగం తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తుందని, ఆయన ఆశయాలను కొనసాగించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలంగాణ రాష్ట్ర విప్,ఆలేర్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు.శుక్రవారం దొడ్డి కొమురయ్య జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం రవీంద్రభారతిలో దొడ్డి కొమురయ్య ఉత్సవ కమిటి చైర్మన్ జంగిటి కమలాకర్ కురుమ ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ప్రభుత్వ విప్,అలేర్ ఎమ్మెల్యే బీర అయిలయ్య కురుమ,మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ కురుమ,బిసి కమిషన్ చైర్మన్ నిరంజన్,బిసి వెల్ఫేర్ కమిషనర్ బాల మాయాదేవి,క్యామ మల్లేష్ కురుమలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ నిజాం పాలనలో రైతులు అనుభవించిన అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప యోధుడు దొడ్డి కొమురయ్య అని పేర్కొన్నారు.రైతాంగ హక్కుల కోసం ఆయన చేసిన త్యాగం తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిందన్నారు.1946 జూలై 4న కడవెండి గ్రామంలో జరిగిన రైతాంగ పోరాటంలో పాల్గొంటూ అమరుడైన దొడ్డి కొమురయ్య త్యాగం తెలంగాణ సాయుధ పోరాటానికి నాంది పలికిందని తెలిపారు. ఆయన చూపిన ధైర్యం, త్యాగం నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా యువత దొడ్డి కొమురయ్య ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. జనగాం జిల్లా కు,వరంగల్ ఎయిర్పోర్ట్ కు దొడ్డి కొమరయ్య పేరు పెట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. హైదరాబాద్ ట్యాంక్ బండ్ పై విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి తెలపగా సానుకూలంగా స్పందించారు.రాబోయే శతజయంతి ఉత్సవాలలో ఏర్పాటు చేసేలా ప్రయత్నిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ డాక్టర్ కంకల ఏలేందర్ కురుమ,మాజీ కార్పోరేటర్ గొపు సదానంద్ కురుమ,సభ్యులు మంగ వెంకటేష్ కురుమ,మరాటి మల్లేష్ కురుమ,డాక్టర్ బర్ల మహేందర్ కురుమ,నారి మల్లేష్ కురుమ,గొరిగె నర్సింహ్మ కురుమ,వాసురి రాము కురుమ,సానికె శశి కుమార్ కురుమ,మరాటి మత్స్యగిరి కురుమ, దయ్యాల మహేష్ కురుమ, సోమరాజు కురుమ,భాస్కర్ కురుమ,స్వామి కురుమ, రాజు కురుమ తదితరులు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా కదం తొక్కిన కౌశిక్

- తెలంగాణ ఉద్యమాన్ని తలపించిన.. బంద్
- హుజురాబాద్ బంద్ విజయవంతం
- డంపింగ్ యార్డ్ ను అడ్డుకొని తీరతాం.. : ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి





**హుజురాబాద్, ఏప్రిల్ 3 (ప్రజాతీర్పు)**

హుజురాబాద్ మండలం సిరిసపల్లి గ్రామ సమీపంలో ప్రభుత్వం ప్రతిపాదించిన డంపింగ్ యార్డ్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు శుక్రవారం బంద్ విజయవంతమైంది. ప్రజలనుండి బంద్ కు విశేష స్పందన లభించింది. బంద్ సందర్భంగా పెట్రోల్ బంకులు, హోటల్లు, సినిమా హాళ్లు, బ్యాంకులు, అన్ని వ్యాపార వర్గాలు బంద్ సంపూర్ణంగా పాటించాయి. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి స్వయంగా బంద్ ను పర్యవేక్షించారు. బుల్లెట్ వాహనంపై పెద్ద ఎత్తున బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు, జేఏసీ నేతలతో తిరుగుతూ.. డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ.. అందరిని ఉత్సాహపరుస్తూ.. ఆయన బంద్ పర్యవేక్షించారు. బంద్ కు మద్దతు ఇచ్చేందుకు వచ్చిన అన్ని కుల వృత్తి సంఘాలతో ఆయన మాట్లాడారు. డంపింగ్ యార్డ్ నిర్మాణం వల్ల జరిగే నష్టాలను కాలుష్యాన్ని అనర్థాలను అందరికీ వివరించారు. బంద్ సందర్భంగా హుజురాబాద్ నిర్మానుష్యమైంది. పాన్ షాపుల నుండి షో రూమ్ ల వరకు ఏది కూడా తెరుచుకోలేదు. బందుకు ప్రజలు స్వచ్ఛందంగా సంఘీభావం ప్రకటించారు. పోలీసులు బంద్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. డంపింగ్ యార్డ్ రద్దు కోసం రెండు వారాలుగా ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో దీక్షలు జరుగుతున్నాయి. ఈ దీక్షలకు కూడా కౌశిక్ రెడ్డి సంపూర్ణ సంఘీభావాన్ని ప్రకటించారు. హుజురాబాద్ లో బంద్ విజయవంతం కావడంతో కాంగ్రెస్ పార్టీ ఇరుకునపడినట్లు అయింది. ప్రస్తుతం డంపింగ్ యార్డ్ రద్దు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. లేకుంటే ప్రజాక్షేత్రంలో ఆ పార్టీకి భవిష్యత్తులో ఈ అంశమే రాజకీయ ఎజెండాగా మారి ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంది. తెలంగాణ ఉద్యమాన్ని తలపించే విధంగా సబ్బండ వర్ణాలు డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా ముందుకు వచ్చి ఆందోళనలు చేస్తున్నాయి. స్థానికంగా ఎక్కడ చూసినా డంపింగ్ యార్డ్ చర్చే జరుగుతోంది. ఇదే ప్రధాన అంశంగా మారింది.

### ప్రజల ప్రాణాలతో చెలగాటమా? డంపింగ్ యార్డ్ ను అడ్డుకుని తీరుతాం: ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

హుజురాబాద్ మండలం సిరిసపల్లిలో ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన డంపింగ్ యార్డ్ ను కచ్చితంగా అడ్డుకుంటామని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి స్పష్టం చేశారు. బంద్ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి స్వయంగా హుజురాబాద్ లో డంపింగ్ యార్డ్ ను ప్రతిపాదించారని ఆరోపించారు. ముఖ్యమంత్రికి తనపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నానని కోపం ఉందని.. కోపం ఉంటే తనపై తీసుకోవాలని, తనపై కేసులు పెట్టాలని, తనను జైల్లో పెట్టాలని కానీ తన ప్రజలపై కాదని ఆయన అన్నారు. డంపింగ్ యార్డ్ అడ్డుకునేందుకు ఎంతటి పోరాటానికైనా సిద్ధంగా ఉన్నానని, ప్రభుత్వం పెట్టే కేసులకు భయపడేది లేదని స్పష్టం చేశారు. రాజకీయాలకు అతీతంగా డంపింగ్ యార్డ్ పై ఉద్యమించాలని, దీనికి ఏ పార్టీ ముందుకు వచ్చిన తన మద్దతు ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఎమ్మెల్సీగా ఉన్నప్పుడు కూడా తాను ఏనాడు డంపింగ్ యార్డ్ అంశం తెర మీదికి రాలేదని, ఆనాడు ఉన్న తమ పాలకవర్గాలు కూడా ఎలాంటి తీర్మానాలు చేయలేదని కాంగ్రెస్ ప్రభుత్వమే దీన్ని తీసుకువస్తుందని ఆయన ఆరోపించారు. డంపింగ్ యార్డ్ అంశానికి తాను కారణమని ఏ ఒక్క ఆధారం చూపిన తాను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయడంతో పాటు శాశ్వతంగా రాజకీయాలనుండి తప్పకుండా అని ఆయన సవాల్ చేశారు. డంపింగ్ యార్డ్ వెదజల్లే కాలుష్యానికి పిల్లలు మహిళలు వృద్ధులు ఇబ్బందులు పడతారని, వారి ప్రాణాలకు పోయే అవకాశం ఉందని, గాలి నీరు పర్యావరణం కలుషితం అవుతాయని దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఆయన హెచ్చరించారు. ప్రజల పిల్లల పశుపక్షాదుల ప్రాణాలు తీసే హక్కు ప్రభుత్వానికి ఎక్కడిది అని ఆయన ప్రశ్నించారు. పర్యావరణం, ప్రజల ప్రాణాలు కాపాడాల్సిన ప్రభుత్వమే వారి ప్రాణాలతో చెలగాటమాడుతోందని, డంపింగ్ యార్డ్ పనులకు ఏ కాంట్రాక్ట్ కంపెనీ కూడా ముందుకు రావద్దని.. టెండర్లు వేయొద్దని.. వస్తే కచ్చితంగా పనులను అడ్డుకుంటామని.. ఆయన తీవ్రంగా హెచ్చరించారు. తాను బతికి ఉండగా.. డంపింగ్ యార్డ్ నిర్మాణాన్ని జరగబోనివ్వనని ఆయన స్పష్టం చేశారు.


# క్రైస్తవులందరికీ గుడ్ ఫ్రైడే శుభాకాంక్షలు

- మత సమరస్యాలకు ప్రతీకగా తెలుగు ప్రజలు
- మత గ్రంథాల బోధనలు ఆచరణీయం: కేఎల్ఆర్

**(వై యాదగిరి ప్రజాతీర్పు మహేశ్వరం రిపోర్టర్) ఏప్రిల్03**



క్రైస్తవ సోదరులు, సోదరీమణులకు గుడ్ ఫ్రైడే శుభాకాంక్షలు తెలిపారు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి. క్రైస్తవ మతంలో అత్యంత పవిత్రమైన ఈరోజు... మానవాళి పాపల విముక్తి కోసం క్రీస్తుకు శిలువ వేయబడిన దినం. సమాధి నుంచి సజీవంగా వచ్చిన తర్వాత క్రీస్తును ఆరాధిస్తూ... గుడ్ ఫ్రైడే (శుభ శుక్రవారం)ను జరుపుకుంటున్నారు. పవిత్రమైన ఈరోజున క్రైస్తవ సోదరులు ఉపవాసం ఉండి చర్చిల్లో నాటి నుంచి నేటి వరకు ప్రార్థనలు చేస్తున్నారని ఖూ= గుర్తు చేశారు. అన్ని మతాలు శాంతి సమరస్యాలను కోరుకుంటున్నాయని.. ప్రజలంతా శాంతితో సుఖ సంతోషాలతో ఉండాలని లక్ష్మారెడ్డి ఆకాంక్షించారు. కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో అన్ని మతాల పండుగలను గౌరవిస్తూ... వారి సంక్షేమానికి కృషి చేస్తున్నారని కిచ్చెన్న కొనియాడారు.



# ఢిల్లీలో కంపించిన భూమి.. ప్రాణ భయంతో పరుగులు తీసిన జనం..!

దేశ రాజధాని ఢిల్లీలో భూమి ఒక్కసారిగా కంపించింది. ఢిల్లీ -- ఎన్‌సీఆర్‌తో పాటు ఉత్తర భారతదేశంలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై భూకంపం తీవ్రత 9.50 పీఎం(మాగ్నిట్యూడ్ ఎర్త్‌క్వేక్)గా నమోదైంది. భూమి కంపించడంతో ఇళ్లు, ఆఫీసుల నుంచి జనం ప్రాణ భయంతో బయటకు పరుగులు తీశారు. ఢిల్లీతో సహా పంజాబ్‌లోని నోయిడా, ఛండీగఢ్, లూధియానాలో భూకంపం ప్రకంపనలు రేపింది. పూంచ్, శ్రీనగర్, ఉదమ్‌పూర్, జమ్ము కశ్మీర్‌లోనూ భూమి స్వల్పంగా కంపించింది. కొన్ని సెకన్ల పాటు తమ నివాసాలు ఊగిపోయాయని, ఇంట్లోని వస్తువులు కింద పడిపోయాయని.. తాము చాలా భయపడ్డామని కొందరు స్థానికులు తెలిపారు. అయితే.. భూకంపం కేంద్ర, తరంగాల ప్రభావం.. భూకంపం తీవ్రత గురించిన వివరాలు తెలియాల్సి ఉంది.




# జమ్మికుంట ఎన్.సి.సి. ఉపాధ్యాయుడికి అరుదైన గౌరవం

- ఆర్మీ కి పునాదిగా నిలబడేది యన్.సి.సి

**జమ్మికుంట, ఏప్రిల్ 03 (ప్రజాతీర్పు)**

కరీంనగర్ జిల్లా జమ్మికుంట బాలురు ఉన్నత పాఠశాలకు చెందిన ఎన్.సి.సి. ఉపాధ్యాయుడు మేకమల్ల శ్రీనివాస్ కి ఇటీవల కరీంనగర్ జిల్లా కేంద్రం ఫిలిం భవనం లో తెలుగు వెలుగు సాహితి వేదిక ఆధ్వర్యాన "ఉగాది" పురస్కారం అందుకున్నాడు. ఎన్.సి.సి. రంగంలో విద్యార్థులను నిష్ణాతులుగా తయారు చేస్తూ, గణితం బోధనకు పరిమితమవుతూ ఉపాధ్యాయ వృత్తికి వన్నెతెచ్చే విధంగా వ్యవహరిస్తూ జమ్మికుంట (టౌన్) పాఠశాల కు మంచి పేరు తీసుకురావడం పై ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాదం సురేష్ బాబు మరియు సహచర ఉపాధ్యాయులు ఒక ప్రకటన లో "హర్షం" వ్యక్తం చేశారు. దేశానికి నిజమైన సైనికులను అందించే దిశగా, క్రమశిక్షణ కు మారు పేరుగా విద్యార్థులు నిలవాలని సన్మాన గ్రహిత యం. శ్రీనివాస్ సూచించారు. అందుకు గాను యన్.సి.సి. ఉపాధ్యాయుడిగా ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ మరింత సేవలు అందిస్తానని పేర్కొన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బాదం సురేష్ బాబుతో పాటుగా ఉపాధ్యాయులు యం.సంతోష్, కె.రవీందర్ రెడ్డి, స్రవంతి, యేసుమని, వనజ, జ్యోతి, శైలజ, లక్ష్మి, ప్రేమలత, పద్మ, వైశాలి, త్రివేణి, తిరుమల, స్వరూప రాణి, ఎం.స్వామి, రాం. రాజయ్య, కె. సంపత్, సమ్మయ్య, ప్రభాకర్, వరదరాజు, ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ ఆదర్శ పాఠశాల వార్షికోత్సవం

- యూకేజీ విద్యార్థులకు పట్టా ప్రధానం
- విద్యార్థులు ఉన్నత లక్ష్యంను ఎంచుకోవాలి
- కోహెడ సర్పంచ్ బందెల సుజాత బాలకిషన్





**కోహెడ, ఏప్రిల్ 03 (ప్రజాతీర్పు)**

కోహెడ మండల కేంద్రంలోని శ్రీ ఆదర్శ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో వార్షికోత్సవాన్ని గురువారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ బందెల సుజాత – బాలకిషన్ లు హాజరై ప్రిన్సిపల్ అశోద శైలజ, కరస్పాండెంట్ అశోద అంజయ్య, వార్డు సభ్యులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇందులో భాగంగా పాఠశాల విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటపాటలతో అలరించారు. ముఖ్యంగా చిన్నారుల డ్యాన్సులు ప్రతి ఒక్కరిని ఆకర్షించాయి. అనంతరం సర్పంచి పాఠశాల విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయని తెలిపారు. చదువుతోపాటు ఆటపాటలు ఉండాలని కొనియాడారు.యూకేజీ విద్యార్థులకు పట్టా ప్రధానోత్సవం యూకేజీ పూర్తి చేసుకున్న విద్యార్థులకు పట్టా ( కాన్వికేషన్ ) ప్రధానోత్సవం చేశారు. ప్రతి విద్యార్థి తల్లిదండ్రులతో వచ్చి సర్టిఫికెట్ ను అతిథుల నుంచి స్వీకరించారు. ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యంను ఎంచుకోవాలని, భవిష్యత్తులో గొప్ప విద్యావంతులుగా ఎదగాలని ఆకాంక్షిశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# అశ్వారావుపేటలో అనుగుల రాకేష్ రెడ్డి గర్జన: కాంగ్రెస్ వైఫల్యాలపై నిప్పులు!

**భద్రాద్రి కొత్తగూడెం రూరల్ ఏప్రిల్, 3 (ప్రజా తీర్పు)**





బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ప్రముఖ ఆర్థికవేత్త అనుగుల రాకేష్ రెడ్డి అశ్వారావుపేట పర్యటన నియోజకవర్గ రాజకీయాల్లో పెను ప్రకంపనలు సృష్టించింది. బిఆర్ఎస్ శ్రేణుల్లో నూతన ఉత్తేజాన్ని నింపుతూ, కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ఆయన సమరశంఖం పూరించారు.

### సంకా ప్రసాద్ మాతృమూర్తికి ఘన నివాళి

పర్యటనలో భాగంగా తొలుత అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ ఇన్‌చార్జ్ మెచ్చా నాగేశ్వరరావుతో కలిసి రాకేష్ రెడ్డి.. మండల బిఆర్ఎస్ నాయకులు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు సంకా ప్రసాద్ నివాసానికి చేరుకున్నారు. ఇటీవల మరణించిన ప్రసాద్ మాతృమూర్తి సంకా వరలక్ష్మి చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. కుటుంబ సభ్యులను పరామర్శించిన ఆయన, పార్టీ ఎల్లవేళలా ఆ కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

### కార్యకర్తలతో ముఖాముఖి – సేవా కార్యక్రమాలు

అనంతరం బిఆర్ఎస్ నాయకురాలు కాసాని నాగ శేష పద్మ – చంద్రమోహన్ దంపతుల ఆహ్వానం మేరకు వారి నివాసానికి వెళ్లిన రాకేష్ రెడ్డికి స్థానిక కార్యకర్తలు బ్రహ్మరథం పట్టారు. పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కాసేపు ముచ్చటించి స్థానిక రాజకీయ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న కాసాని నాగశేష పద్మను అనుగుల రాకేష్ రెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఇదే సందర్భంలో బిఆర్ఎస్ నాయకులు జజ్జువరపు శ్రీరామ్ మూర్తి జన్మదిన వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో రాకేష్ రెడ్డి కార్యకర్తలను ఉద్దేశించి ఆవేశపూరిత ప్రసంగం చేశారు.

### ఎమ్మెల్యే తీరుపై ఆగ్రహం: కొత్తగా తట్టెడు మట్టి పోయలేదు!

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రాకేష్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే పనితీరుపై నిప్పులు చెరిగారు. "గత ప్రభుత్వంలో ఎమ్మెల్యేగా మెచ్చా నాగేశ్వరరావు నియోజకవర్గానికి ఎన్నో నిధులు తెచ్చి అభివృద్ధి చేశారు. కానీ, ప్రస్తుత ఎమ్మెల్యే వచ్చాక కొత్తగా తట్టెడు మట్టి పోసిన దాఖలాలు లేవు. కేవలం మాటలు చెప్పడం తప్ప చేతల్లో అభివృద్ధి శూన్యం" అని ఎద్దేవా చేశారు. ప్రజలకు ఉపయోగపడే పనులను పక్కనపెట్టి, ప్రచారానికే ప్రాధాన్యత ఇస్తున్నారని మండిపడ్డారు.

### స్థానిక ఎమ్మెల్యే తీరుపై నిప్పులు చెరిగిన రాకేష్ రెడ్డి

ప్రస్తుత ఎమ్మెల్యే పనితీరుపై ఆయన ఘాటుగా స్పందించారు. ఎమ్మెల్యే కేవలం వేషాలు వేయడానికి, పాటలు పాడటానికి ప్రాధాన్యత ఇస్తున్నారే తప్ప, ప్రజా సమస్యల పరిష్కారంలో విఫలమయ్యారని విమర్శించారు. రాబోయే రోజుల్లో ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, "అబ్‌కీ బార్.. బిఆర్ఎస్ సర్కార్" నినాదంతో మళ్ళీ మన ప్రభుత్వం రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. సీనియర్ నాయకులు మరియు జిల్లా నాయకుల సమన్వయంతో పార్టీని మరింత బలోపేతం చేస్తామని ప్రకటించారు.

### ప్రభుత్వ వైఫల్యాలు – అధికారుల తీరుపై ధ్వజం

కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శల వర్షం కురిపిస్తూ, "రేవంత్ రెడ్డి 100 రోజుల్లో అన్ని హామీలు అమలు చేస్తామని గద్దెనెక్కి, నేడు ఆ 420 హామీల ఊసే ఎత్తడం లేదు. గ్రామ సభలు ప్రజల సమస్యలు వినడానికి కాకుండా కాంగ్రెస్ డప్పు కొట్టుకోవడానికే నిర్వహిస్తున్నారు" అని విమర్శించారు. బిఆర్ఎస్ హయాంలో ఎంతో కష్టపడి తెచ్చిన ఙూ కార్యాలయం నేడు మూతపడినా అధికార పార్టీ నాయకులకు సోయి లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొంతమంది అధికారులు కాంగ్రెస్ పార్టీకి వత్తాసు పలుకుతున్నారని, ప్రజాస్వామ్యంలో ఇది మంచి పద్ధతి కాదని హెచ్చరించారు.

### విజేతలకు అభినందనలు – అభ్యర్థులకు కృతజ్ఞతలు

ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించిన సర్పంచ్‌లకు, ఉప సర్పంచ్‌లకు మరియు వార్డు మెంబర్లకు ఆయన పేరుపేరునా అభినందనలు తెలిపారు. ముఖ్యంగా అశ్వారావుపేట మున్సిపాలిటీలో గెలిచిన ఇద్దరు కౌన్సిలర్లకు మున్సిపల్ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన 14వ వార్డు కౌన్సిలర్ డాక్టర్ ఉదయ జ్యోతి మరియు 7వ వార్డ్ కొల్లి రవి కిరణ్ లకు రాకేష్ రెడ్డి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అలాగే 22 వార్డుల్లో బిఆర్ఎస్ తరపున వీరోచితంగా పోరాడిన అభ్యర్థులందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఓటమి చూసి ఎవరూ అధైర్యపడవద్దని, గెలిచినప్పుడు ఎంత వినయంగా ఉన్నామో, ఓడినప్పుడు కూడా అంతే ధైర్యంగా ప్రజల్లో ఉండాలని పిలుపునిచ్చారు. సీనియర్ నాయకుల నాయకత్వంలో అందరం కలిసి పనిచేసి అశ్వారావుపేటను బిఆర్ఎస్ కోటగా మారుద్దామని కార్యకర్తల్లో ఉత్సాహం నింపారు.

### అపజయంతో నిరాశ వద్దు..

### గెలుపు వైపు అడుగులేద్దాం

ఎన్నికల ఫలితాల గురించి కార్యకర్తలు ఎవరూ నిరుత్సాహపడవద్దని రాకేష్ రెడ్డి పిలుపునిచ్చారు. "ఓటమి అనేది విజయానికి పునాది. మొదటి ప్రయత్నంలోనే అందరికీ విజయం దక్కకపోవచ్చు, కానీ ఈ అనుభవంతో భవిష్యత్తులో మనం తిరుగులేని విజయాలు సాధిస్తాం" అని భరోసా ఇచ్చారు. అశ్వారావుపేట గడ్డపై బిఆర్ఎస్ జెండాను రెపరెపలాడించే బాధ్యత కార్యకర్తలపైనే ఉందని, ప్రతి ఒక్కరూ ఐక్యమత్యంతో ముందుకు సాగాలని కోరారు.

### 2028లో తిరిగి బిఆర్ఎస్ రాజ్యమే!

చివరగా కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ, "ఎవరూ అధైర్యపడవద్దు.. ప్రజల్లో ఉండే నాయకులకే భవిష్యత్తు ఉంటుంది. 2028లో బిఆర్ఎస్ కారు 100 స్పీడ్‌తో దూసుకురాబోతోంది. ఆ స్పీడ్‌లో హస్తం పార్టీ కొట్టుకుపోవడం ఖాయం" అని ధీమా వ్యక్తం చేశారు. అశ్వారావుపేటను మళ్ళీ బిఆర్ఎస్ కోటగా మారుద్దామని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, మండల స్థాయి నేతలు మరియు భారీ సంఖ్యలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# కరిగిపోతున్న విదేశీ నిల్వలు.. మరో రూ.లక్ష కోట్లు డౌన్

విదేశీ మారకం నిల్వలు కరిగిపోతున్నాయి. రూపాయి విలువ పాతాళానికి పడిపోవడంతోపాటు విదేశీ కరెన్సీ రూపంలో ఉన్న ఆస్తుల విలువ అంతకంతకు పడిపోవడంతో ఫారెక్స్ రిజర్వుల భారీగా పడిపోతున్నాయి. మార్చి నెల చివరివారంలో ఫార్సె రిజర్వులు 10.288 బిలియన్ డాలర్లు (దాదాపు రూ.లక్ష కోట్లు) తరిగిపోయి 688.058 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయని రిజర్వు బ్యాంక్ తాజాగా వెల్లడించింది. అంతక్రితం వారంలోనూ రిజర్వులు 11.414 బిలియన్ డాలర్లు పడిపోయిన విషయం తెలిసిందే. మొత్తంగా వరుసగా రెండు వారాల్లో రిజర్వులు 22 బిలియన్ డాలర్లు పడిపోయాయి. ఈ ఏడాది ఫిబ్రవరి చివరి వారంలో రికార్డు స్థాయి 728.494 బిలియన్ డాలర్లకు చేరుకున్న ఫారెక్స్ రిజర్వులు గడిచిన నెల రోజుల్లోనే 30 బిలియన్ డాలర్ల స్థాయిలో పతనం చెందాయి. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల కారణంగా రూపాయి కరెన్సీ తీవ్ర ఒత్తిడికి గురవుతున్నది. మార్చి 27తో ముగిసిన వారాంతానికిగాను విదేశీ కరెన్సీ రూపంలో ఉన్న ఆస్తుల విలువ 6.622 బిలియన్ డాలర్లు తగ్గి 551.072 బిలియన్ డాలర్లకు పరిమితమైనట్టు సెంట్రల్ బ్యాంక్ తాజాగా వెల్లడించింది. డాలరేతర కరెన్సీలు అయిన యూరో, పౌండ్, యెన్ కరెన్సీలు తీవ్ర ఆటుపోటులకు గురికావడం వల్లనే విదేశీ కరెన్సీ రూపంలో ఉన్న ఆస్తులు తరిగిపోయాయని సెంట్రల్ బ్యాంక్ వెల్లడించింది. అలాగే పసిడి రిజర్వులు మరింత తగ్గాయి. 3.666 బిలియన్ డాలర్లు తగ్గి 113.521 బిలియన్ డాలర్లకు పరిమితమైనట్టు వెల్లడించింది. అలాగే స్పెషల్ డ్రాయింగ్ రైట్స్ మాత్రం 17 మిలియన్ డాలర్లు ఎగబాకి 18.649 బిలియన్ డాలర్లకు చేరుకోగా, ఐఎంఎఫ్ వద్ద నిల్వలు 17 మిలియన్ డాలర్లు తగ్గి 4.816 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి.




# మారిన గ్రాట్యుటీ రూల్స్ ఎవరు అర్హులు?

న్యూఢిల్లీ, ఏప్రిల్ 3 : గ్రాట్యుటీ అర్హతలో కొత్త కార్మిక చట్టాలతో కీలక మార్పులే చోటుచేసుకున్నాయి. కేవలం ఏడాదిపాటు సర్వీస్ కొనసాగితే ఉద్యోగులు గ్రాట్యుటీకి అర్హులే. మునుపు ఇది కనీసం ఐదేండ్లుగా ఉన్నది. అయితే ఈ నిబంధన ఎప్పట్నుంచి వర్తిస్తుంది? అన్న సందిగ్ధం అంతటా నెలకొన్న నేపథ్యంలో కేంద్ర కార్మిక మంత్రిత్వ శాఖ తమ ఎఫ్ఏక్యూ డాక్యుమెంట్లలో ఒకదానిలో స్పష్టత ఇచ్చింది. గత ఏడాది నవంబర్ 21 నుంచి కొత్త గ్రాట్యుటీ రూల్స్ అమల్లోకి వస్తాయన్నది. దీంతో 2025 నవంబర్ 21న, ఆ తర్వాత కంపెనీల్లో చేరిన వర్కర్లకు ఈ నిబంధన వర్తిస్తుంది. అలాగే ప్రో రాటా ప్రాతిపదికన ఫిక్స్‌డ్-టర్మ్ ఎంప్లాయీస్, కాంట్రాక్ట్ వర్కర్లే అర్హులు. ఏడాది, రెండేండ్లకుగాను రాతపూర్వక ఒప్పందంపై ఉద్యోగంలో చేరేవారే ఫిక్స్‌డ్-టర్మ్ ఉద్యోగులు. కాగా, శాశ్వత లేదా రెగ్యులర్ ఉద్యోగులకు ఎప్పట్లాగే ఐదేండ్లపాటు ఒకే సంస్థలో పనిచేస్తేనే ఆ కంపెనీ నుంచి గ్రాట్యుటీ ప్రయోజనం పొందడానికి వీలుంటుంది.




# మార్కెట్లోకి 5 కేజీల గ్యాస్ సిలిండర్.. అది ఒక్కటి ఉంటే నేరుగా వెళ్లి తీసుకోవచ్చు..

గ్యాస్ కొరత వేళ గ్యాస్ సరఫరా కంపెనీలు కీలక నిర్ణయం తీసుకున్నాయి. 5 కిలోల సిలిండర్‌ను ప్రారంభించాయి. వీటిని నేరుగా వెళ్లి తీసుకోవచ్చు. సమీపంలోని దుకాణాల్లో రీ ఫిల్లింగ్ చేయించుకోవచ్చు. హెచ్ పీ, భారత్ గ్యాస్, ఇండేన్ గ్యాస్ ఈ సిలిండర్లను తీసుకొచ్చాయి. గ్యాస్ సిలిండర్ అంటే ఇప్పటివరకు 14.2 కిలోల ఇంట్లో వాడే సిలిండర్, హోటల్స్, రెస్టారెంట్ల లాంటి వ్యాపారాలకు వాడే 19 కిలోల సిలిండర్ గురించి మనందరికీ తెలుసు. అయితే ఇప్పుడు 5 కిలోల సిలిండర్లు కూడా అందుబాటులోకి వచ్చేశాయి. ఈ మేరకు అన్ని గ్యాస్ కంపెనీలు 5 కేజీల సిలిండర్‌ను ప్రవేశపెట్టాయి. ఇటీవల గ్యాస్ సరఫరాలో అంతరాయం కలిగిన క్రమంలో కంపెనీలు ఈ నిర్ణయం తీసుకున్నాయి. ఇండేన్, భారత్ గ్యాస్, హెచ్ పీ గ్యాస్ కంపెనీలన్నీ ఈ చిన్న సిలిండర్లను మార్కెట్లోకి తెచ్చాయి. అద్దె ఇళ్లల్లో ఉంటున్న విద్యార్థులు, ఉద్యోగులు, వలస కార్మికులకు ఎంతో ఉపయోగపడుతుంది. దీని వివరాలు ఏంటో ఇప్పుడు చూద్దాం.

### అడ్రస్ అవసరం లేదు

ఇప్పటివరకు గ్యాస్ కనెక్షన్ తీసుకోవాలంటే అడ్రస్ ప్రూఫ్ అవసరమయ్యేది. అలాగే అప్లికేషన్ ఫారంలు పూర్తి చేయాల్సి వచ్చేది. అయితే 5 కిలోల గ్యాస్ సిలిండర్ తీసుకోవాలంటే ఎలాంటి అడ్రస్ ప్రూఫ్ సమర్పించాల్సిన అవసరమే లేదు. కేవలం ఏదైనా గుర్తింపు కార్డు చూపిస్తే సరిపోతుంది. మీ సమీపంలోని ఏ గ్యాస్ ఏజెన్సీకి వెళ్లి అయినా అప్పటికప్పుడు దీనిని తీసుకుని వెళ్లవచ్చు. గ్యాస్ సిలిండర్ రీఫిల్లింగ్‌కు ముందే బుక్ చేసుకుంటే ఇంటికి రావడానికి సమయం పడుతుంది. అదే ఈ చిన్న సిలిండర్‌ను మీ గ్యాస్ ఏజెన్సీ కార్యాలయానికి లేదా సమీపంలోని దుకాణాల్లో సులువుగా రీఫిల్లింగ్ చేసుకోవచ్చు.

### తక్కువ ధరకే..

ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ఛోటు పేరుతో 5 కేజీల సిలిండర్ లాంచ్ చేసింది. పెట్రోల్ పంపుల్, కిరాణా దుకాణాలు, సూపర్ మార్కెట్లు, ఇండేన్ పంపిణీదారుల వద్ద దీనిని కొనుగోలు చేయవచ్చు. ఏ నగరంలో అయినా దీనిని వినియోగించుకోవచ్చు.

# ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు

**భద్రాద్రి కొత్తగూడెం రూరల్ ఏప్రిల్, 3 ( ప్రజా తీర్పు )**

క్రైస్తవులు అత్యంత పర్వదినంగా చేసుకునే పండుగల్లో గుడ్‌ఫ్రైడే ఒకటి. ఈ పండుగ సందర్భంగా విశ్వాసులు అన్ని ప్రార్థనా మందిరాల్లో ప్రభువును స్మరించుకుంటూ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. అనంతరం ఒకరి కొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ప్రభువైన ఏసుక్రీస్తు కల్వరి శిలువలో తన రక్తం చిందించడం వల్ల సర్వమానవాళికి విమోచనం కలిగిందని అశ్వారావుపేట హోసన్న మందిరం బ్రదర్ అశోక్ పేర్కొన్నారు. వినాయకపురం గుడ్ షెపర్ట్ ఏవెంజికల్ లోథరిన్ మందిరంలో శుక్రవారం గుడ్‌ఫ్రైడేను ఘనంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో విశ్వాసులు హాజరై ప్రార్థనలు చేశారు. ప్రసంగీకుడు ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు. నారాయణపురం కృపా చర్చిలో.. యేసు రక్తం ప్రతి పాపముల నుంచి కడిగి ప్రజలను పరిశుద్ధులుగా చేసిందని దానియేలు కొనియాడారు. ఇంకా వేడుకల్లో విశ్వాసులనుద్దేశించి ప్రసంగించారు. కార్యక్రమంలో సహాయ గురువులు, యవనస్తులు , విశ్వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. తిరుమలకుంట క్రీస్తు సంఘం చర్చిలో... సర్వమానవాళి సౌభ్రాతృత్వం కోసం యేసు తన రక్తాన్ని చిందించారని చర్చి పాస్టర్ ఉదయ్ కొనియడారు. మండల పరిధిలోని పలు చర్చిల్లో గుడ్‌ఫ్రైడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆర్సీఎం చర్చి ఫాదర్ ఆధ్వర్యంలో శిలువ యాగం కార్యక్రమం చేశారు. స్థానిక మూడురోడ్ల కూడలి నుంచి చర్చి వరకు ఏసుక్రీస్తు పడిన కష్టాలను చూపిస్తూ భక్తులు శిలువ మోస్తూ కార్యక్రమం



సాగించారు. భటులు క్రీస్తు వేషధారణలో ఉన్న భక్తున్ని కొరడాలతో కొట్టుకుంటూ వెళ్లే దృశ్యాన్ని చూసి పలువురు కంటతడి పెట్టుకున్నారు. కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

### గుమ్మడవల్లిలో ...

జనావళిని ఉద్ధరించేందుకు భూమిపై అవతరించి సర్వ మానవాళి కోసం రక్తం చిందించిన మానవతా మూర్తి ఏసుక్రీస్తు అని గుమ్మడవల్లి ఆర్సీఎం చర్చి ఫాదర్ ఎం.బాలస్వామి అన్నారు. గుడ్‌ఫ్రైడే సందర్భంగా ఏసు శిలువ మార్గం కార్యక్రమాన్ని గ్రామ పురవీధుల్లో నిర్వహించారు. కార్యక్రమంలో పలువురు విశ్వాసులు, ప్రజలు పాల్గొన్నారు.

# రూ.200 కోట్ల అవినీతి ఆరోపణలు

- బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లో కలకలం-
- మాజీ బడంగ్‌పేట్ మేయర్ మౌనం
- ఎమ్మార్పీఎస్ మాజీ అధికార ప్రతినిధి బాలాపూర్ మండల్ ఇన్చార్జ్ బుర్ర రవి మాదిగ

**(వైయాదగిరి ప్రజాతీర్పు మహేశ్వరం రిపోర్టర్) ఏప్రిల్ 03**



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ బాలాపూర్ మండల కేంద్రంలోని బడంగ్‌పేట్ సర్కిల్,శంషాబాద్ జోనల్ పరిధిలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన ఘటనలు వెలుగులోకి వచ్చాయి.ఈ నేపథ్యంలో డిప్యూటీ కమిషనర్‌తో పాటు పదిమంది ప్రభుత్వ ఉద్యోగులను సస్పెండ్ చేయడం జరిగింది.ఈ అవినీతి అక్రమాలు జరిగిన విషయం స్పష్టమవుతున్నప్పటికీ,బడంగ్‌పేట్ మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ఇప్పటివరకు స్పందించకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోంది.ఈ అక్రమాలు ఆయన పదవీకాలంలోనే జరిగినందున,ఆయన ప్రమేయం కూడా ఉండవచ్చనే భావన ప్రజల్లో వ్యక్తమవుతోంది. గత రెండు సంవత్సరాల్లో సుమారు రూ.200 కోట్ల మేర అవినీతి జరిగిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఐదు సంవత్సరాల కాలంలో మొత్తం ఎంత మేర అక్రమాలు జరిగాయో ప్రజలు,ప్రజాస్వామ్యవాదులు ఆలోచించాల్సిన అవసరం ఉంది.మేయర్ వెంటనే ఈ అంశంపై స్పష్టమైన వివరణ ఇవ్వాలి.లేనిపక్షంలో బడంగ్‌పేట్‌లో జరిగిన అవినీతిలో ఆయనకు కూడా సంబంధం ఉందని భావించాల్సి వస్తుంది.అదేవిధంగా,కాంగ్రెస్ పార్టీ పేరును అడ్డంగా పెట్టుకుని అవినీతి అక్రమాలకు పాల్పడిన వారిపై పార్టీ జిల్లా,రాష్ట్ర నాయకత్వం కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాము.ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో ఏకకాలంలో 10 మంది ప్రభుత్వ ఉద్యోగులు సస్పెండ్ కావడం ఈ అక్రమాలకు నిదర్శనం.ఇంకా,అన్నాల రాజేందర్ రెడ్డి అనే కాంట్రాక్టర్‌ను బినామీగా ఉపయోగించి, అనుభవం లేకపోయినా రూ.13 కోట్ల విలువైన పనులు అప్పగించడం చట్టవిరుద్ధం కాదా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.దీన్ని బట్టి కూడా అవినీతి జరిగినట్లు స్పష్టంగా అర్థమవుతోంది.ఈ విషయాలపై తక్షణం సమగ్ర విచారణ జరిపించి,బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాము.లేకపోతే మేమే స్వయంగా జిల్లా,రాష్ట్ర నాయకత్వానికి వినతిపత్రాలు సమర్పిస్తాము.

# ఇల్లు కొనుగోలు చేయాలనుకునేవారికి ఊరట.. కొత్త ఇన్‌కమ్ ట్యాక్స్ చట్టంతో ప్రయోజనాలు ఇవే..



కొత్త ఇన్‌కమ్ ట్యాక్స్ చట్టం 2025 గృహ రుణాలు, కొత్త ఇళ్ల కొనుగోళ్లకు సంబంధించి అనేక ప్రయోజనాలను అందిస్తుందని నిపుణులు చెబుతున్నాయి. ముఖ్యంగా కొత్తగా ఇంటి ఓని కొనుగోలు చేసేవారికి లాభదాయకంగా ఉంటుందంటున్నారు. లక్విడిటీ పెరగడం వల్ల జెన్ జెడ్‌కు కొనుగోలు శక్తి పెరుగుతుందని విశ్లేషిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ఏప్రిల్ 1వ తేదీ నుంచి కొత్త ఆదాయపు పన్ను చట్టం 2025ను అమల్లోకి తెచ్చిన విషయం తెలిసిందే. దీంతో దేశ ప్రజలను ఆర్థికంగా ప్రభావితం చేసే అనేక మార్పులు అమల్లోకి వచ్చాయి. టీసీఎస్, పన్ను నిబంధనలు, పాన్ కార్డు నియమాలు వంటి వాటిల్లో అనేక మార్పులు జరిగాయి. అయితే ఈ కొత్త చట్టం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. జెన్ జెడ్, మిలినీయర్లు ఇల్లు కొనుగోలు చేసే శక్తిని ఇది పెంచుతుందని అంటున్నారు. భారత్‌లో ఇల్లు కొనడం అంటే అత్యంత ఖర్చులో కూడుకున్నది. ఇన్ కమ్ ట్యాక్స్ నిబంధనలు, ఎన్నారై నిబంధనలు వంటి ప్రక్రియల వల్ల ఇల్లు కొనుగోలు అనేది భారంగా మారింది. కానీ కొత్త చట్టంతో కొన్ని మినహాయింపులు వచ్చినట్లయింది.





# జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ని కలిసిన సర్పంచ్ బెల్లి స్వప్న శ్రీనివాస్ యాదవ్

**(వై యాదగిరి ప్రజాతీర్పు మహేశ్వరం రిపోర్టర్) ఏప్రిల్03**

మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలోని అగర్మియాగూడ గ్రామ సర్పంచ్ స్వప్న శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. లేమూరు గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలకు జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ముఖ్య అతిథిగా విచ్చేయడం జరిగింది అన్నారు బ్రహ్మోత్సవాల్లో భాగంగా.. లేమరు మాజీ సర్పంచ్ గూడూరు కొండారెడ్డి మరియు అగర్మియాగూడ గ్రామ సర్పంచ్ బెల్లి స్వప్న శ్రీనివాస్ యాదవ్ జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ని ప్రత్యేకంగా ఆహ్వానించి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది అనంతరం లేమూరులోని వి6 బండ నవీన్, కుమార్తె అకాల మరణం చెందడం పట్ల వారి కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది అని అగర్మియాగూడ గ్రామ సర్పంచ్ సప్న శ్రీనివాస్ యాదవ్,పత్రిక విలేకరులకు తెలియజేశారు.

# క్యాష్ రూపంలో టోల్ చెల్లింపులు బంద్.. ఏప్రిల్ 10 నుంచి కొత్త రూల్స్.. ఇకపై ఆ రెండు ఆప్షన్లు..

కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. టోల్ ఛార్జీ చెల్లింపుల్లో కీలక మార్పులు చేసింది. ఏప్రిల్ 10వ తేదీ నుంచి కొత్త రూల్స్‌ను తీసుకురానుంది. దీని ప్రకారం టోల్ ప్లాజాల వద్ద క్యాష్ పేమెంట్స్ పూర్తిగా బంద్ కానున్నాయి. ఇక నుంచి ఎలా అంటే.. క్యాష్ రూపంలో టోల్ చెల్లింపులు బంద్.. ఏప్రిల్ 10 నుంచి కొత్త రూల్స్.. ఇకపై ఆ రెండు ఆప్షన్లు.. వాహనదారులకు బిగ్ అలర్ట్. జాతీయ రహదారులపై టోల్ ఛార్జీలు చెల్లించేందుకు క్యాష్ పేమెంట్స్ బంద్ కానున్నాయి. ఇక నుంచి నగదు రూపంలో టోల్ గేట్ల వద్ద టోల్ ఫీజులు చెల్లించే సౌకర్యం అందుబాటులో ఉండదు. ఇక నుంచి టోల్ రుసుంలు చెల్లించాలంటే కేవలం ఫాస్టాగ్, యూపీఐలను మాత్రమే అనుమతిస్తారు. టోల్ చెల్లింపుల వ్యవస్థను పూర్తిగా డిజిటలైట్ చేయాలనే ఉద్దేశంతో నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా(చీనాూ×) ఈ నిర్ణయం తీసుకుంది. ఏప్రిల్ 10వ తేదీ నుంచి ఇది అమల్లోకి రానుంది. దీంతో వాహనదారులు దీని గురించి తప్పనిసరిగా తెలుసుకుని దానికనుగుణంగా ప్లాన్ చేసుకోవాల్సి ఉంటుంది. డిజిటల్ ఇండియాలో భాగంగా డిజిటల్ పేమెంట్స్‌ను ప్రోత్సహించడం, టోల్ గేట్ల వద్ద వెయిట్ చేయకుండా వేగవంతమైన ప్రయాణాన్ని మెరుగుపర్చడమే లక్ష్యంగా నగదు చెల్లింపులను నిలిపివేసింది.

# బేతేలు బైబిల్ వర్షిప్ సెంటర్లో గుడ్ ఫ్రైడే వేడుకలు నిర్వహించిన పాస్టర్ రెవరెండ్ బి ఎన్ ఫిలిప్

**(మొక్క ఉపేందర్ ప్రజాతీర్పు హైదరాబాద్) ఏప్రిల్ 3**

మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మండల్ పోచారం మున్సిపాలిటీలోని బేతేలు బైబిల్ వర్షిప్ సెంటర్ చర్చిలో గుడ్ ఫ్రైడే వేడుకలు రెవరెండ్ పాస్టర్ బిఎన్ ఫిలిప్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినారు. ఆ పరిశుద్ధాత్ముని పరిశుద్ధమైన రక్తాన్ని ప్రపంచానికి పరిశుద్ధ రక్తాన్ని ప్రజలకు ధారపోసిండు కాబట్టి మనకోసం మన కష్టాల్ని తన కష్టాలుగా భావించి, మన బాధల్ని తన బాధలుగా భావించి మానవ జన్మ పాపాలను క్షమించిన పరమాత్ముడు. నేటి శుక్రవారం ఏసుక్రీస్తు ప్రభువును సిలువ లో మరణించిన దినమును గుడ్ ఫ్రైడే గా పరిగణిస్తారని, సిలువ మ్రాను పైన ఏసుక్రీస్తు ప్రభువు పలికిన ఏడు మాటలను సంఘ కాపరి పాస్టర్ కిన్నెర డేవిడ్ వివరిస్తూ మానవాళి రక్షణ కోసం పాప పరిహారార్థం తన ప్రాణాలను శిలువపై అర్పించిన క్రీస్తు ప్రేమను స్మరించుకుందాం సిలువ మరణం ముగింపు కాదు. అది ఒక దివ్యమైన రక్షణకు ప్రారంభం ఈ పవిత్రమైన రోజున ప్రభువు ఆశీస్సులు మీకు ఉండాలని ఏసుక్రీస్తు చూపిన ప్రేమ







త్యాగం మన జీవితాలకు వెలుగుని వాళ్ళని శాంతి సంతోషంతో ఉండాలని సిలువలో పలికిన మాట సమాప్తమైనది ఏసుప్రభు చేసిన అపారమైన త్యాగానికి వందనాలు. ఈ కార్యక్రమంలో రెవరెండ్ పాస్టర్ బి.ఎన్ పిలుపు సంఘ కాపరి కిన్నెర డేవిడ్ సంఘ పెద్దలు, విశ్వాసులు, సంఘస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కింగ్స్ పంజాబ్.. చెన్నైపై ఘన విజయం



ఐపీఎల్‌లో నిరుటి రన్నరప్ పంజాబ్ కింగ్స్ వరుస విజయాల జోరు కొనసాగుతున్నది. శుక్రవారం చిదంబరం స్టేడియంలో జరిగిన పోరులో పంజాబ్ 5 వికెట్ల తేడాతో చెన్నై సూపర్‌కింగ్స్‌పై ఘన విజయం సాధించింది. చెన్నైని వారి సొంత ఇలాఖాలో మట్టికరిపించిన పంజాబ్ వరుసగా రెండో విజయాన్ని ఖాతాలో వేసుకుంది. చెన్నై నిర్దేశించిన 210 పరుగుల లక్ష్యాన్ని పంజాబ్ 18.4 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి విజయాన్నందుకుంది. కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్ (29 బంతుల్లో 50, 4ఫోర్లు, 3సిక్స్‌లు) అర్ధసెంచరీకి తోడు ప్రభ్‌సిమ్రన్‌సింగ్(43), ప్రియాంశ్ ఆర్య (39), కనోలి (36) రాణించడంతో పంజాబ్ గెలుపు సులువైంది. హెన్రీ, కంబోజ్ రెండేసి వికెట్లు తీశారు. తొలుత కింగ్స్ ఆహ్వానం మేరకు ఫస్ట్ బ్యాటింగ్ చేసిన చెన్నై.. ఆయుష్ మాత్రె (43 బంతుల్లో 73, 6 ఫోర్లు, 5 సిక్స్‌లు) వీరవిహారానికి తోడు శివమ్ దూబె (27 బంతుల్లో 45 నాటౌట్, 5 ఫోర్లు, 1 సిక్స్), సర్ఫరాజ్ ఖాన్ (12 బంతుల్లో 32, 6 ఫోర్లు, 1 సిక్స్) దూకుడుగా ఆడటంతో 20 ఓవర్లకు 5 వికెట్లు కోల్పోయి 209 పరుగులు చేసింది. విజయ్‌కుమార్(2/38) రాణించాడు.

## ఆయుష్ అదుర్స్

చెన్నై ఇన్నింగ్స్‌లో ఆయుష్ ఆటే హైలైట్. సీఎస్‌కే గంపెడాశలు పెట్టుకున్న సంజూ శాంసన్ (7) చెపాక్‌లోనూ నిరాశపరిచినా కెప్టెన్ రుతురాజ్ (28) అండతో మెరీనా తీరాన మాత్రె రెచ్చిపోయాడు. క్రీజులోకి వస్తూనే బార్ట్‌లెట్ ఓవర్లో హ్యాట్రిక్ ఫోర్లతో తన ఉద్దేశాన్ని చెప్పకనే చెప్పిన ఈ యువ సంచలనం.. యాన్సెన్ ఓవర్లో స్కేర్ లెగ్, మిడాన్ మీదుగా రెండు భారీ సిక్స్‌లు కొట్టాడు. ఆ తర్వాత అతడి బాదుడుకు బలైంది స్టోయినిస్. అతడి బౌలింగ్‌లోనూ రెండు భారీ సిక్స్‌లతో 17 రన్స్ రాబట్టడమే గాక 29 బంతుల్లో అర్ధ సెంచరీ పూర్తిచేశాడు. ఓవర్‌కు పది పరుగులకు తగ్గకుండా సాగుతున్న చెన్నై జోరుకు చాహల్ బ్రేకులు వేశాడు. అతడి 12వ ఓవర్లో బంతిని స్వీప్ చేయబోయిన రుతురాజ్.. బౌండరీలైన్ వద్ద వధేరా చేతికి చిక్కడంతో 55 బంతుల్లో 96 పరుగుల రెండో వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. వైశాక్ వేసిన మరుసటి ఓవర్లో థర్డ్ మ్యాన్ వద్ద చాహల్‌కు క్యాచ్ ఇవ్వడంతో మాత్రె ఇన్నింగ్స్ ముగిసింది. కార్తీక్ (1) విఫలమైనా ఆరో స్థానంలో వచ్చిన సర్ఫరాజ్.. ఉన్నది కొద్దిసేపే అయినా టెక్నిక్‌తో కూడిన ఆటతో ఆకట్టుకున్నాడు. అర్ష్‌దీప్, వైశాక్ ఓవర్లో హ్యాట్రిక్ ఫోర్లతో ఇన్నింగ్స్‌కు ఊపు తెచ్చాడు. సర్ఫరాజ్ నిష్క్రమించినా అప్పటికే క్రీజులో కుదురుకున్న దూబె.. భారీ షాట్లతో చెన్నైకి ఫినిషింగ్ టచ్ ఇచ్చాడు.

## పంజాబ్ ఆడుతూ పాడుతూ..

ఛేదనను పంజాబ్ దూకుడుగానే ఆరంభించింది. ఓపెనర్లు ప్రియాన్ష్, ప్రభ్‌సిమ్రన్ వేగంగా ఆడటంతో పవర్ ప్లేలో ఆ జట్టు 68/1తో పటిష్ఠ స్థితిలో నిలిచింది. హెన్రీ రెండో ఓవర్లో ప్రియాన్ష్ 4, 6, 4 బాదగా.. కంబోజ్ ఓవర్లో ప్రభ్‌సిమ్రన్ మూడు బౌండరీలతో అలరించాడు. ధాటిగా ఆడే క్రమంలో ఆర్యను హెన్రీ బౌల్డ్ చేసినా.. గత మ్యాచ్ హీరో కూపర్ కనోలితో కలిసి ప్రభ్‌సిమ్రన్ ఇన్నింగ్స్‌ను నడిపించాడు. ఈ జోడీ రెండో వికెట్‌కు 33 పరుగులు జోడించింది. అయితే నూర్ అహ్మద్ 9వ ఓవర్లో ప్రభ్‌సిమ్రన్ రనౌట్ అవగా 12వ ఓవర్లో కనోలిని కంబోజ్ ఔట్ చేయడంతో కింగ్స్ మూడో వికెట్ కోల్పోయింది. 6 ఓవర్లలో ఆ జట్టు విజయానికి 62 రన్స్ అవసరమవగా క్రీజులో ఉన్న కెప్టెన్ శ్రేయస్, వధేరా చెన్నై బౌలర్లను చెడుగుడు ఆడుకున్నారు. ముఖ్యంగా మంచి ఫామ్‌మీదున్న అయ్యర్.. బౌండరీలతో దుమ్మురేపాడు. తన ఇన్నింగ్స్‌లో 4ఫోర్లు, 3సిక్స్‌లతో విరుచుకుపడ్డాడు. వెంటవెంటనే అయ్యర్, నేహాల్ వధేరా(10) ఔటైనా..శశాంక్‌సింగ్ (14 నాటౌట్), స్టొయినిస్(9 నాటౌట్) పంజాబ్‌కు అలవోక విజయాన్నందించారు.

## సంక్షిప్త స్కోర్లు

చెన్నై: 20 ఓవర్లకు 209/5 (మాత్రె 73, దూబె 45లి, వైశాక్ 2/38, చాహల్ 1/21);

పంజాబ్: 18.4 ఓవర్లలో 210/5(అయ్యర్ 50, ప్రభ్‌సిమ్రన్ 43, కంబోజ్ 2/43, హెన్రీ 2/54)



**ఐపీఎల్-2026**

| దేశం | ఆ | గె | ఓ | పా | ర.రే |
|---|---|---|---|---|---|
| పంజాబ్ | 2 | 2 | 0 | 4 | 0.637 |
| రాజస్థాన్ | 1 | 1 | 0 | 2 | 4.171 |
| బెంగళూరు | 1 | 1 | 0 | 2 | 2.907 |
| ఢిల్లీ | 1 | 1 | 0 | 2 | 1.397 |
| ముంబై | 1 | 1 | 0 | 2 | 0.687 |
| హైదరాబాద్ | 2 | 1 | 1 | 2 | 0.469 |
| గుజరాత్ | 1 | 0 | 1 | 0 | -0.509 |
| లక్నో | 1 | 0 | 1 | 0 | -1.397 |
| కోల్‌కతా | 2 | 0 | 2 | 0 | -1.964 |
| చెన్నై | 2 | 0 | 2 | 0 | -2.562 |

నోట్: ఆ:ఆడినవి, గె: గెలిచినవి, ఓ: ఓడినవి, పా: పాయింట్లు, ర.రే: రన్‌రేట్



## సెమీస్‌కు నిఖత్.. భారత్‌కు మూడు పతకాలు ఖాయం

ఆసియా బాక్సింగ్ చాంపియన్‌షిప్‌లో భారత బాక్సర్లు అదరగొడుతున్నారు. టోర్నీ ఐదో రోజు తెలంగాణ బాక్సర్ నిఖత్ జరీన్‌తో పాటు ప్రియా, ప్రీతి పవార్ సైతం సెమీస్‌కు చేరి దేశానికి మూడు పతకాలు ఖాయం చేశారు. మహిళల 51 కిలోల క్యాటగిరీ క్వార్టర్ బౌట్‌లో ఆదినుంచే పూర్తి నియంత్రణతో ఆడిన నిఖత్.. రిఫరీ స్టాప్ కాంటెస్ట్ (ఆర్ఎస్‌సీ)తో ఫిలిప్పీన్స్‌కు చెందిన జియాన్ బగుహిన్‌ను ఓడించి సెమీస్ చేరింది. సెమీస్‌లో ఈ తెలంగాణ అమ్మాయి.. 2024 ఒలింపిక్స్ గోల్డ్ మెడలిస్ట్ అయిన వు యు (చైనా)తో అమీతుమీ తేల్చుకోనుంది. మహిళల 60 కిలోల విభాగంలో ప్రియ.. 4-1తో చెంగ్యు యాంగ్ (చైనా)ను చిత్తుచేసింది. ఫైనల్ బెర్తు కోసం ఆమె సెమీస్‌లో నమున్ మొంఖోర్ (మంగోలియా)తో తలపడుతుంది. 54 కేజీల క్యాటగిరీలో వరల్డ్ బాక్సింగ్ కప్ స్వర్ణ విజేత ప్రీతి.. 5-0తో మంగున్ సెత్సెగ్ (మంగోలియా)ను మట్టికరిపించి సెమీస్‌కు అర్హత సాధించింది.



## అభిషేక్‌కు జరిమానా

సన్‌రైజర్స్ హైదరాబాద్ ఓపెనర్ అభిషేక్ శర్మకు ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ షాకిచ్చింది. అతడు ఐపీఎల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌లోని ఆర్టికల్ 2.3 కింద లెవల్ 1 తప్పిదానికి పాల్పడినట్టు వెల్లడిస్తూ అభిషేక్ మ్యాచ్ ఫీజులో 25 శాతం జరిమానా విధించింది. ఫైన్‌తో పాటు ఒక డీమెరిట్ పాయింట్ కూడా జతచేసింది. అయితే ఏ విషయంలో అభిషేక్‌పై ఫైన్ వేసినదానిపై మాత్రం గవర్నింగ్ కౌన్సిల్ స్పష్టతనివ్వలేదు. ఇదిలాఉండగా గురువారం కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్)తో జరిగిన మ్యాచ్‌లో మెరుపు ఇన్నింగ్స్ ఆడిన అభిషేక్.. తాను ఔట్ అయిన తీరుపై మాత్రం అంపైర్ నిర్ణయంపై అసంతృప్తి వ్యక్తం చేసినందుకు గాను అతడిపై జరిమానా పడినట్టు తెలుస్తున్నది.



## తెలుగులో తొలి ఏఐ సినిమా

ప్రస్తుతం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) అన్ని రంగాలను ప్రభావితం చేస్తున్నది. వినోదరంగంలో కృత్రిమ మేధ వినియోగం బాగా పెరిగిపోతున్నది. ఈ నేపథ్యంలో తొలి తెలుగు ఏఐ ఫిల్మ్‌గా 'అంబ'ం రివెంజ్' ప్రేక్షకుల ముందుకురానుంది. మహాభారతంలోని శక్తివంతమైన అంబ పాత్రను ఆధారంగా చేసుకొని ఈ పౌరాణిక కథాంశాన్ని తెరకెక్కించామని మేకర్స్ తెలిపారు. ఈ ప్రాజెక్ట్ కోసం అత్యాధునిక ఏఐ టూల్స్ వినియోగించామని, విజువల్స్‌తో పాటు పాత్రల రూపకల్పన, స్క్రీన్‌ప్లే అంశాల్లో ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నామని చిత్ర క్రియేటివ్ డైరెక్టర్ జయవర్ధన్ మాడి తెలిపారు. పౌరాణిక కథను ఆధునిక సాంకేతిక హంగులతో ప్రయోగాత్మకంగా తెరకెక్కించామని నిర్మాత శ్రీకాంత్ రెడ్డి కుందూరు పేర్కొన్నారు.



బైకర్ మూవీలో కొన్ని సన్నివేశాలు

## రెండు దశాబ్దాలుగా పైగా సినీ పరిశ్రమలో అగ్రతారగా.. నయన్ రహస్యం ఇదేనా



నయనతార.. ఈ స్టార్ హీరోయిన్ కు లేడీ సూపర్ స్టార్ అనే బిరుదు ఉంది. బాలీవుడ్‌లోనూ ఈ బ్యూటీకిడిమాండ్ పెరిగింది. షారుఖ్ 'జవాన్' సినిమాతో బాలీవుడ్‌లోకి అడుగు పెట్టింది ఈ అమ్మడు. తొలి సినిమాతోనే బాలీవుడ్‌లో మంచి పేరు తెచ్చుకుంది .దక్షిణాది సినీ పరిశ్రమలో లేడీ సూపర్ స్టార్‌గా గుర్తింపు పొందిన నయనతార, గత రెండు దశాబ్దాలుగా అగ్రతారగా కొనసాగుతూ వస్తున్నారు. ఆమె ఇండస్ట్రీలోకి వచ్చి దాదాపు 20 సంవత్సరాలకు పైగా అవుతుంది. ఇప్పటికీ హీరోయిన్‌గా వరుస అవకాశాలను అందుకుంటూ కెరీర్ పరంగా ఎంతో బిజీగా ఉన్నారు. నయనతారతో పాటు సినీ రంగంలోకి అడుగుపెట్టిన ఎంతోమంది నటీమణులు ఇప్పటికే పెళ్లిళ్లు చేసుకొని లేదా అవకాశాలు తగ్గి ఇండస్ట్రీకి దూరమయ్యారు. అయితే నయనతార మాత్రం వివాహం చేసుకుని, ఇద్దరు పిల్లలకు తల్లి అయినప్పటికీ, ఇప్పటికీ ప్రధాన పాత్రలలో అవకాశాలు అందుకోవడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. నయనతార విజయానికి గల కారణాలను పరిశీలిస్తే, సినిమాల పట్ల ఆమెకున్న అపారమైన ఆసక్తి, ప్రేమ, మరియు ప్రతి పాత్రకు ఆమె చేసే న్యాయమే ముఖ్య కారణాలుగా చెప్పవచ్చు. నయనతార ఏ పాత్రలో అయినా నటించడానికి సంకోచించరు. తనకు కథ నచ్చితే, ఎలాంటి పాత్రలైనా చేయడానికి ఆమె సిద్ధంగా ఉంటారు. ముఖ్యంగా, ఆమె తరచుగా రా ఏజెంట్ లేదా ఏదో ఒక ప్రభుత్వ అధికారి పాత్రల్లో నటించడం గమనించదగ్గ విషయం. తన పాత్రకు నూటికి నూరు శాతం న్యాయం చేస్తూ, పాత్రకు అనుగుణంగా తనను తాను పూర్తిగా మార్చుకుని లీనమై నటిస్తారు. ఈ అంకితభావమే ఇతర హీరోయిన్లకు దక్కాల్సిన అవకాశాలను కూడా ఆమెకు తెచ్చిపెట్టిందని, ఇండస్ట్రీలో స్టార్ హీరోయిన్‌గా నిలబెట్టిందని విశ్లేషకులు చెబుతారు. ఇటీవలి కాలంలో నయనతార కెరీర్‌లో మరో మైలురాయిని అధిగమించారు. ఆమె బాలీవుడ్ సినీ పరిశ్రమలోకి అడుగుపెట్టారు. ప్రముఖ దర్శకుడు జట్లీ దర్శకత్వంలో, బాలీవుడ్ కింగ్ ఖాన్ షారుక్ ఖాన్ హీరోగా నటించిన జవాన్ సినిమా ద్వారా నయనతార బాలీవుడ్‌కు పరిచయం అయ్యారు. ఈ చిత్రం సెప్టెంబర్ 7న విడుదలై అద్భుతమైన విజయాన్ని సాధించింది. మొదటి బాలీవుడ్ చిత్రంతోనే భారీ విజయాన్ని అందుకోవడంతో, నయనతారకు బాలీవుడ్ నుంచి కూడా మరిన్ని అవకాశాలు వస్తున్నట్లు సమాచారం.

నయనతార వ్యక్తిగత జీవితం విషయానికి వస్తే, ఆమె దర్శకుడు విగ్నేష్ శివన్‌తో దాదాపు ఏడు సంవత్సరాల పాటు సహజీవనం చేసి ఆతర్వాత వివాహం చేసుకున్నారు.

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020